నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | మార్చి 10, 2024 | www.navatelangana.com

కొత్వాల్ కు ఘన సన్మానం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లా కేంద్రానికి చెందిన మాజీ కౌన్సిలర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సాలె మహ్మద్ కుటుంబం శనివారం తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ ను ఘనం గా సన్మానం చేశారు. కొత్వాల్ ను న్యూటౌన్‌లోని తమ నివాసానికి ఆహ్వానించి మాజీ కౌన్సిలర్ ఫాతిమున్నిసాబేగం, యువ నాయకుడు మహ్మద్ ఇమ్రాన్ శాలువాలు,పూలమాలలతో ఘనం గా సన్మానించారు. మైనార్టీ యువత సంక్షేమానికి కొత్వాల్ తనవంతు కృషి చేస్తారని అన్నారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో పద వులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు బెక్కరి అనిత, నాయకుడు మహ్మద్ ఇమ్రాన్, మహ్మద్ రహెమాన్, జాకీర్, అవేజ్ అహ్మద్ పాల్గొన్నారు.



11న టీఆర్ఎస్ సమావేశం



నవతెలంగాణ- బాలానగర్

మహబూబ్‌నగర్ జిల్లా బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ సి లక్ష్మా రెడ్డి అధ్యక్షతన సోమవారం మహ బూబ్ ననగర్ జిల్లా జై జైఆర్ ఫంక్షన్ హాల్లో సమావేశం జరుగు తుందని మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస రావు తెలిపారు మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం మహబూనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి గా నవీన్ రెడ్డి ఓ నామినేషన్ వేయడం జరుగుతుంది.కావున ఈ కార్యక్ర మానికి మండల ముఖ్య నాయకులు , కార్యకర్తలు, మండల పార్టీ కమిటీ నాయకులు ,సర్పంచులు, ఎంపీటీసీలు , మండలానికి సంబంధించిన బీసీ ,ఎస్సీ ,ఎస్టీ , మైనార్టీ , మహిళా ,కార్మిక ,రైతు, అనుబంధ కమిటీల నాయకులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నము .

శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్

- అదనపు ఎస్పీ రాములు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు నిత్యం ప్రజల వెన్నంటి ఉన్నారని నమ్మకం కల్పించడమే ఫ్లాగ్ మార్చ్ ప్రధాన లక్ష్యమని అదనపు ఎస్పీ రాములు అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు శనివారం కేంద్ర బలగాలు డిప్యూటీ కమాండెంట్, వారి బృందంతో కలిసి అదనపు ఎస్పీ రాములు, జిల్లా కేంద్రంలోని 1 వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు కవాతు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రాములు మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదురైనా, శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితులు ఏర్పడినా నిర్భయంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. శాంతి భద్రతలకు ఎక్కడ విఘాతం కలిగినా ప్రజలలో భరోసా, ధైర్యం కల్పించడం లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తామని చెప్పారు. పోలీసు వ్యవస్థ ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతియుత వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్నదని చెప్పారు. ప్రజలకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పని చేసే పోలీసులకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. సమస్యాత్మక ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పోలీసులు నిరంతరం వారి వెన్నంటి ఉంటారన్న భరోసా కల్పించడం లక్ష్యంగా పోలీసులు పని చేస్తున్నారని చెప్పారు.ఈ కవాతు పరదేశి నాయుడు చౌక్, లైబ్రరీ, రామమందిర చౌక్, బండ్లగేరి, పాత రైల్వే గేట్, వీరన్నపెట్, టిటి గుట్ట, ఖలీల్ చౌక్, క్లాక్ టవర్, పాన్చౌరస్త, తూరుపు కామన్ మీదుగా1 టౌన్ పోలీస్ స్టేషన్ వరకు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్ కుమార్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కోయిల్ సాగర్ కాల్వ పనులు చేపట్టాలి.

- మరికల్ నుండి ఎలిగేండ్ల వరకు
- పేట జిల్లా కలెక్టర్ కు వినతి





నవతెలంగాణ మరికల్

మరికల్ మండల కేంద్రంలో ని గురుకుల పాఠశాల కు వెళ్లే ప్రధాన రహదారి అయిన రైచూర్ రోడ్డు పక్కన నుండి కోయిల్ సాగర్ కాల్వ ద్వారా ఎలిగండ్ల వరకు కాల్వ పనులు చేపట్టాలని మరికల్ పసుపుల ఎలిగండ్ల గ్రామాల రైతులు నారాయణపేట జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులను ఇరిగేషన్ అధికారులను కోరారు. ప్రస్తుతం మరికల్ గ్రామంలోని గురుకుల పాఠశాలకు వెళ్లే రహదారిలో ఉన్న కోయిల్ సాగర్ కాలువ నుండి పసుపుల , ఎలిగండ్ల గ్రామం వరకు వెళ్లే కాలువపై రోడ్డు పక్కన నుండి వెంచర్లు వేయడం జరిగిందని రైతులు వాపోతున్నారు. కోయిల్ సాగర్ కాల్వ పైన ప్లాట్లు చేసి నిర్మాణాలు కట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఎలిగండ్ల పసుపుల మరికల్ గ్రామాల రైతులు వాపోతున్నారు. గతంలో గురుకుల పాఠశాల వెళ్లి రహదారిలో వెంచర్లు వేసిన వాటిని జిల్లా ఇరిగేషన్ అధికారులు పరిశీలించి రైచూర్ ప్రధాన రహదారి నుండి 50 నుండి 60 ఫీట్ల వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని హెచ్చరించడం జరిగింది. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోయిల్ సాగర్ కాల్వ లపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని ప్రస్తుత నారాయణపేట జిల్లా కలెక్టర్కు కోయ శ్రీహర్షకు వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగిందని రైతులు వివరించారు. కానీ కొందరు లోగోట్టుగా పనులు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ గారు ఇరిగేషన్ అధికారులు స్పందించి కోయిల్ సాగర్ కాల్వల పై ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చూడాలని మరికల్ పసుపుల ఎలిగండ్ల గ్రామాల రైతులు పేట జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

దంపతుల ఆత్మహత్య

నవతెలంగాణ- కోస్గి



ప్రేమించి పెళ్లి చేసుకొని రెండు నెలలైనా గడవక ముందే దంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోస్గి మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం చోటుచేసుకున్నది. బాధితులు పోలీసుల కథనం మేరకు బీహార్ రాష్ట్రానికి చెందిన మంటూ కుమాం (25, సంజు కుమారి ఇరువురు రెండు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరు స్థానికంగా ధనలక్ష్మి రైస్ మిల్లు కూలీలుగా ఉంటూ కిరాయికి ఇల్లు తీసుకొని జీవనాన్ని గడుపుతున్నారు, ఎప్పటిలాగే ఉదయం పనికి వెళ్లి మధ్యాహ్నం భోజన%శీ% సమయానికి ఇంటికి వచ్చారు. భార్యాభర్తలు ఇరువురు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. సాయంత్రం గడుస్తున్న ఇంటి తలుపు తెరవకపోవడంతో ఇంటి యజమాని పెళ్లి చూడగా అప్పటికే ఉరి వేసుకొని చనిపోయినట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారాన్ని ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు. ఇంటి యజమాని వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు.

అంబలితో ఆరోగ్యం

- పోషకాల బాహుబలి.... వేసవిలో అంబలి
- ఆరోగ్యానికి ఆరోగ్యం
- వేసవిలో స్వచ్ఛంద సంస్థల అంబలి కేంద్రాలు
- ప్రతిరోజు అంబలి తాగాలి అంటున్న డాక్టర్స్

వేసవి కాలంలో రాగి అంబలి... జొన్న అంబలి... రాగిజావ....జొన్నజావ మొదలైనవి తీసుకోవాలన్న పెద్దల మాట చది మూట. పోషకాహార పుష్కలంగా ఉండి వేసవిలో ఎండల నుండి మనుషులకు రక్షణగా నిలుస్తుంది.... వేడిమి నుండి శరీరానికి రక్షణ ద్రవపదార్థాల్లో నుండి లభిస్తుంది... అంబలిలాంటి ద్రవాహారాలు తీసుకోవడం వల్ల శరీరం చల్లబడుతుంది. ఎండవేడిమి నుంచి రక్షణ లభిస్తుంది. ఎండాకాలం మొదలై వారంలోని రాష్ట్రంలోని అత్యధిక ఉష్ణోగ్రతలు మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ లెక్కలు చెబుతున్నాయి. ఈ వేసవి కాలంలో గ్రామాలు మొదలుకొని పట్టణాల వరకు ప్రతి ఇంట్లో అంబలి రాయి జావా త్రాగే వారి సంఖ్య పెరుగుతుంది.రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు పట్టణ ప్రాంతాలలో ఉచిత అంబలి కేంద్రాలు నిర్వహిస్తారు. ఈ ప్రత్యేక పరిస్థితులలో నవ తెలంగాణ అంబలి పై ప్రత్యేక కథనం.

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మన పెద్దల కాలం నుండి వెనకబడిన పాలమూరు జిల్లాలో అంబలికి ప్రత్యేకత ఉంది. గొర్రెలు, మేకల, పశువుల పెంపక దారుల నుండి ఉద్యోగులు వ్యాపారుల వరకు కూడా అంబలి త్రాగే ఆరోగ్యాన్ని రక్షించుకోవడం పట్ల శ్రద్ధ పెరిగింది. వర్ష కాలంలో జొన్న పంట వర్షాకాలం తర్వాత యాసంగి పంట కాలంలో రాగి పంటలు ఎక్కువగా పండిస్తారు. రాగుల్లో అపారంగా లభించే క్యాల్షియం ఎముకల ధృఢత్వానికి ఉపయోగపడుతుందని ప్రజల్లో గట్టి నమ్మకం ఉంది. ఇందులోని ఫైటోకెమికల్స్ ఆహారం నెమ్మదిగా జీర్ణమయ్యేలా చేస్తాయి. దానివల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఒకేసారి పెరగవు. అందుకే మధుమేహులకు కూడా అంబలి, రాగిజావలాంటివి ఎంతో మేలుచేస్తాయి. జొన్నల్లోనూ చర్మానికి పనికొచ్చే విటమిన్-ఇ ఎక్కువగా ఉంటుంది. జీవక్రియను మెరుగుపరిచే విటమిన్-బి కూడా పుష్కలం. దీన్ని తీసుకోవడం వల్ల ఐరన్, జింక్, మెగ్నీషియంలాంటి ఖనిజాలూ అందుతాయి. ఈ జావలు త్వరగా ఆకలి కానివ్వవు. ఫలితంగా, బరువు తగ్గవచ్చు కూడా. ఈ ద్రవాహారాలను ఎక్కువగా మజ్జిగతో కలిపి తీసుకుంటారు. ఇష్టాన్ని బట్టి పాలతోనూ చేసుకోవచ్చు.



ఉదయం, సాయంత్రం, రాత్రి.. ఎప్పుడు తీసుకున్నా మంచిదేమన అమ్మమ్మలు చేసిన వంటకాల్లో అంబలి గురించి వినే ఉంటారు. దీనితో ఆరోగ్యానికి చాలా మంచిది. వేసవిలో ఇది తీసుకుంటే.. శరీరం చల్లగా ఉంటుంది. ఉదయం బ్రేక్ ఫాస్ట్ సమయంలో తీసుకోండి. అయితే రాగితో చేసే అంబలితో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

రాగి అంబలి జావా : వేసవి కాలంలో ప్రతి ఒక్కరు రాగి అంబలి లేదా జావా ఆరోగ్యకరమైన వంటకం. ఉదయం అల్పాహారంగా దీన్ని తీసుకోవడం ద్వారా ఆ రోజు ఆరోగ్యంగా ప్రారంభించడానికి సాయం చేస్తుంది. రాగు లాలలో ఫైబర్ ప్రోటీన్లు కాల్షియం అనేక ఇతర ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయని ఆరోగ్య నిపుణుల అభిప్రాయం.రాగులు అధిక మొత్తంలో ఉండే డైటరీ ఫైబర్ పొట్టను ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. మీ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుందని డాక్టర్లు చెబుతున్నారు.

తయారీ చేసే విధానం : రాగులను కొంత పరిమాణంలో తీసుకుని వాటిని కొన్ని గంటల పాటు నీటిలో నానబెట్టుకోవాలి. ఆ తర్వాత బాగా ఎండబెట్టుకోవాలి. అనంతరం తర్వాత పొడి చేయాలి.మ్పెదట ఒక గిన్నెలో నీళ్ల పోయాలి. రాగిపిండి కలిపి ఉండల్లేకుండా చేయాలి. అందులోనే బియ్యప్పిండి, సజ్జపిండి, జొన్నపిండి, రుచికి సరిపడా ఉప్పు కూడా వేసుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద పెద్ద గిన్నె పెట్టి మూడు గ్లాసుల నీళ్లు పోసుకోవాలి. ఆ తర్వాత బాగా వేడి అయిన తర్వాత ముందుగా కలిపి పెట్టుకున్న రాగి పిండి మిశ్రమాన్ని అందులో వేసుకోవాలి. ఉండలు లేకుండా బాగా కలుపుకోవాలి. చిన్న మంట మీద ఉడికించాలి. కొంచెం చిక్కగా మారిన తర్వాత.. స్టావ్ ఆఫ్ చేయాలి. ఉదయం పూట తీసుకుంటే చాలా బలంగా తయారవుతారు. వేసవిలో కడుపులో చల్లగా ఉంటుంది.అంబలి తీసుకుంటే.. ఎండలతో వచ్చే సమస్యలను దూరం చేస్తుంది. ఇందులో ఐరన్, ఫైబర్, ఖనిజాలు, అయోడిన్ పుష్కలంగా ఉంటాయి. పిల్లలకు కూడా ఆరోగ్యానికి మంచిది. రాగి అంబలితో శరీరానికి చాలా బలం. శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. శరీరంలో అధిక వేడిని తగ్గిస్తుంది. ఉదయం పూట రాగి అంబలి ఒక్క గ్లాస్ తాగినా.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.

సన్‌డే స్పెషల్

అంబలిలో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు....



అంబలి చాలా మందికి తెలుసు. మన పెద్దవారు చెబుతుంటారు.. మేము జొన్న గడుక, అంబలి తాగి పెరిగాము అందుకే,డెబ్బై, ఎనభై వయసులో కూడా కొంత పని చేయగలుగుతున్నామని. ఎందుకంటే మనం రోజూ తినే చికెన్ మటన్‌అంబలి చాలా మందికి తెలుసు. మన పెద్దవారు చెబుతుంటారు..

మేము జొన్న గడుక, అంబలి తాగి పెరిగాము అందుకే,డెబ్బై, ఎనభై వయసులో కూడా కొంత పని చేయగలుగుతున్నామని. ఎందుకంటే మనం రోజూ తినే చికెన్ మటన్, అన్నం కంటే అంబలి ఆరోగ్యానికి చాలా మంచిదంట. ఇందులో ఎక్కువ పోషక విలువలు ఉంటాయి. మరీ ముఖ్యంగా జొన్నలతో చేసే అంబలి తీసుకొవడం వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని పలువురి అభిప్రాయం.జొన్నల్లో క్యాల్షియం, ఐరన్, ఫాస్పరస్ వంటి వాటితో పాటు పీచు పదార్థాలు కూడా ఎక్కువగా ఉంటాయి. జొన్నలతో రొట్టెలే కాకుండా అంబలిని కూడా తయారు చేసుకుని తాగవచ్చు. జొన్న అంబలిని తాగడం వల్ల రుచితో పాటు చక్కటి ఆరోగ్యాన్ని కూడా సొంతం చేసుకోవచ్చు. జొన్న పిండితో అంబలిని తయారు చేసుకుని తాగడం వల్ల మన శరీరానికి కావల్సిన పోషకాలన్నీ లభిస్తాయి.గుండె ఆరోగ్యంగా పని చేస్తుంది. షుగర్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. అంతేకాకుండా ఈ అంబలిని తాగడం వల్ల కండరాలు ధృడంగా తయారవుతాయి.శరీరంలో వేడి తగ్గుతుంది. అలాగే నీరసం, బలహీనత వంటి సమస్యలు తగ్గుతాయి. ఎముకలు ధృడంగా తయారవుతాయి. రక్తహీనత సమస్య తగ్గుతుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ తొలగిపోతుందంట. అందువలన వైద్యులు రోజులో ఒకసారైనా అంబలి తీసుకోవాలని చెబుతారు.

ప్రతి ఏడాది 45 రోజులు అంబలి కేంద్రం నడుపుతాం.



సుశ్రుత ప్రజా వైద్యశాల ఆధ్వర్యంలో ప్రతి వేసవి కాలంలో 19 మా ఆస్పత్రి ముందు వాహనదారులకు పట్టణానికి అవసరం కోసం వచ్చే వారి కోసం వేసవిలో మా వంతు సహాయంగా అంబలి కేంద్రాన్ని నడుపుతుంటాం. ఎండా సోడా అత్యధిక ఉష్ణోగ్రతలు నుండి మనుషుల రక్షణ అంబలి ఎంతో ఉపయోగపడుతుంది. బయటికి వెళ్లేవారు వాటర్ బాటిల్ తో పాటు రాగి అంబలి లేదా జొన్న అంబలి ఒక బాటిల్ లో పోసుకొని వెంట పెట్టుకోవడం మంచిది. శరీరం నిరాశంగా ఉన్నప్పుడు అంబలి త్రాగడం వల్ల వెంటనే శక్తి లభిస్తుంది.

డాక్టర్ మధుసూదన్ రెడ్డి, సుశ్రుత ప్రజా వైద్యశాల

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

- మహబూబ్‌నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జె.చంద్రశేఖర్



నవ తెలంగాణ – మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీలో విద్యార్థినుంచి అంచెలంచెలుగా ఎదిగిన చల్లా వంశీచంద్ రెడ్డి కి మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్ ఇవ్వడం సంతోషంగా ఉందని మహబూబ్నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జె.చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్ఎస్ యూఐ నుంచి ఏఐసీసీస్థాయికి వంశీచంద్ రెడ్డి ఎదిగారని, టికెట్ ఇచ్చినందుకు మల్లికార్జునఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీలకు కృతజ్ఞతలు తెలిపారు. పదేళ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువతను అన్ని విధాలుగా మోసం చేసిందన్నారు. ఏడాదికో 2 కోట్లు అంటూ మోదీప్రభుత్వం యువతను మభ్య పెట్టిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వంశీచంద్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే కేంద్రం నుంచి ఎక్కువ నిధులు తెచ్చి పాలమూరు అభివృద్ధికి అవకాశం ఏర్పడు తుందన్నారు. ఎంపీ ఎన్నికల్లో వంశీచంద్ గెలుపు కోసం యువజన కాంగ్రెస్ ముందుండి పనిచేస్తుం దన్నారు. ఎంతో సౌమ్యుడైన మన్నె జీవన్ రెడ్డిని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ గెలుపొందితే స్థానిక సంస్థల బలోపేతం కోసం కృషి చేస్తారన్న నమ్మకం ఉందన్నారు. సమావేశంలో నాయకులు కుర్వ నరేశ్, రాఘవేందర్, రవీందర్ ముదిరాజ్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : ఏఐసీసీ సెక్రెటరీ సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ చల్లా వంశీ చంద్ రెడ్డిని మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థిగా, ప్రకటించిన శుభ సందర్భంగా మాజీ డీసీసీ అధ్యక్షులు ఒబెదుల్లా కొత్వాల్‌కి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్. గా నియమితులైన శుభ సందర్భంగా నేడు జడ్చర్ల ఎమ్మెల్యే ప్రియతమా జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాను సారం రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ గారి అధ్యక్షతన ప్రెస్ మీట్ నియమించి మహబూబ్నగర్ జిల్లా లో కష్టపడిన నాయకులను కార్యకర్తలను గుర్తింపు ఇస్తూ వారికి గౌరవప్రదమైన హోదాలను కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మరియు గౌరవ ముఖ్య మంత్రివర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. .ఈ సందర్భంగా పలువురు మండల నాయకులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ బలోపేతంకై గెలుపు కోసం ఏ విధంగా కష్టపడినాము అదే రకంగా మన పాలమూరు ముద్దుబిడ్డ ఎనుముల రేవంత్ రెడ్డి గారి గౌరవాన్ని పెంచే విధంగా అందరం కలిసికట్టుగా పనిచేసే మహబూబ్నగర్ పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించిన డాక్టర్ జిల్లా వంశీచంద్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి.యాదయ్య, శంకరయ్య, కిష్టయ్య, మైనార్టీ విభాగం మండల అధ్యక్షులు నజీర్ బేగ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్ నాయక్,రాజాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోనెల రమేష్,యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ శివారెడ్డి,యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ చింతకింది కృష్ణ,మండల యువ నాయకులు గడ్డం శ్రీను నాయక్, రమణ, మేకల శ్రీనివాస్, లక్ష్మణ్ నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణా : మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్ వంశీ చంద్ రెడ్డికి ఇవ్వడంతో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో క్షీరలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రధాన కూడలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మిఠాయిలను పంచుకున్నారు. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీ చంద్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శనివారం ఎంపి టికెట్ తొలి జాబితాలో చోటుదక్కడంతో మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీని తీసుకొస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె సురేష్, రాజప్ప గౌడ్, షేక్ సర్వరాజ్, సజ్జర్ అలీ, తమప్ప, కావలి శంకరప్ప, మారెప్ప, గౌరప్ప, సకీరప్ప, బీమ్సి, వీరేష్, నాగేష్, పాల్గొన్నారు.

నర్వ : మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా అధిష్టానం వంశిచంద్ర రెడ్డి ని ప్రకటించడంతో దాదాపు ఎంపీ గెలుపు ఖాయమేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ అన్నారు.పాలమూరు ఎంపీ అభ్యర్థిగా వంశిచంద్ రెడ్డిని అధిష్టానం ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి ప్రకటించడం జరిగిందనీ ఆశాభావం వ్యక్తం చేశారు.శనివారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ సుమన్ గారు ,జిల్లా నాయకులు డి కృష్ణ రెడ్డి, గారు బోల్బండ వెంకటేష్ , నాగన్న శ్రీనివాస్ రెడ్డి ,నర్వ మండల ఉపాధ్యక్షులు శరణప్ప, పాతర్చేడ్ లంకాల మహేష్, ప్రధాన కార్యదర్శి నాగన్న గారి వివేకవర్ధన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి బీసం రవికుమార్, కార్యవర్గ సభ్యులు సంజీవరెడ్డి , మరికల్ మండల నాయకులు చిన్నోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి ,కిసాన్ సెల్ అధ్యక్షులు రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం నరేష్ కుమార్, కాల్వల జగదీష్ రెడ్డి, ఎక్స్ ఎంపిటిసి విజయ్ ,నర్వ గ్రామ ప్రధాన కార్యదర్శి ఆటో అయ్యప్ప రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపాటి నరసింహ, లంకల గ్రామ అధ్యక్షులు కోట్ల శ్రీనివాస్ ,లక్కర్ దొడ్డి గ్రామ అధ్యక్షులు పెద్ద మల్లేష్ ,కల్వల గ్రామ అధ్యక్షులు రాకేష్, బెక్కర్ పల్లి ఉపాధ్యక్షులు మన్సూర్, కుమార్ లింగంపల్లి గ్రామ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.



ఏజెన్సీలో జీవో నెంబర్ 3.ను పునరుద్ధరించాలి

- ఏజెన్సీ ప్రాంతంలో అన్ని శాఖలలో ఏజెన్సీ నిరుద్యోగులచే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి.
- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్

నవతెలంగాణ -అచ్చంపేట



జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించాలని, ఏజెన్సీ ప్రాంతంలో అన్ని శాఖలో ఉన్న ఖాళీ పోస్టులను ఏజెన్సీ గిరిజనులచే భర్తీ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క) తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో శనివారం మన్ననూరు ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని వారు గిరిజన సంఘ నాయకులతో చెప్పారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాలు ఏజెన్సీ హక్కులు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, ప్రభుత్వం గిరిజనుల పట్ల నిర్లక్ష్యం చేసిందని , అందుకే రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులు తెలంగాణ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడం జరిగిందని 80 శాతం గిరిజనులు కాంగ్రెస్ పార్టీకే ఓటేసి గెలిపించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో గిరిజనులకు ప్రత్యేక డిఎస్సి ని వేసి టీచర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. అట్లాగే మిగతా శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను గిరిజనులచే భర్తీ చేయాలని అన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంత సమస్యను పరిష్కారం చేయకపోతే ఆదివాసి గిరిజన సంఘాలతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని శంకర్ నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు సంతోష్ నాయక్, డాక్టర్ శ్రీనివాస రాథోడ్, రాజు, బాలు హనుమంతు కోటేష్ తదితరులు ఉన్నారు.

బాధితుడికి పరామర్శ

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని మోట్లపల్లి గ్రామానికి చెందిన శాంతప్ప అనారోగ్యానికి గురై హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందు తున్నాడు.ఈ సమాచారం తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శనివారం అట్టి బాధితుడు శాంతప్ప ను పరామర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత డాక్టర్లకు మెరుగైన వైద్యం అందిం చాలని సూచించారు,వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని తెలియపరిచారు,



నేడు సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం మండల కేంద్రంలోని గురుకుల కళాశాలలో నేడు సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లు వనపర్తి జిల్లా గురుకులాల కన్వీనర్, మదనా పురం ప్రిన్సిపల్ జి.ఎస్ రవీందర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆరవతరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం 206 మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు రానున్నట్లు వెల్లడించారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్షను చేపడతామన్నారు.ఎవరికి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.గంట ముందే పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని ఆయన సూచించారు.

నమాజ్ చేస్తున్న యువకులను కాలితో తన్నిన ఢీల్లీ పోలీసు అధికారిని కఠినంగా శిక్షించాలి

- ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ జబ్బార్

నవతెలంగాణ- వనపర్తి



ఢిల్లీలోని ఇందర్‌లోక్ ప్రాంతంలో శుక్రవారం నమాజ్ చేస్తున్న ముస్లిం యువకులను పోలీసు అధికారి కాలితో తన్నడం అత్యంత హేయమైన చర్య. దీనిని ఆవాజ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించారు. దురహం కారంగా ప్రవర్తిం చిన పోలీస్ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.శుక్రవారం, పండుగ సందర్భంగా మసీదులో స్థలం సరిపోదు కాబట్టి మసీదు బయట కూడా నమాజ్ చేయడం సాధారణంగా జరుగుతుందన్నారు. అలా శుక్రవారం రోజున డిల్లీలో నమాజ్ చేస్తున్న ముస్లిం యువకులను ఓ పోలీసు అధికారి కాలితో తన్ని లేపి అవమానకరంగా వ్యవహరించాడు. మతోన్మాద బిజెపి పాలన కాలంలో పోలిస్ యంత్రాంగంలో నిండిన విద్వేషానికి ఇది నిదర్శనం. ఏ మతానికి చెందిన వారైనా పండుగలు, ఉత్సవాలు, ప్రత్యేక సందర్భాలలో రోడ్డుపై గుమిగూడడం సహజం. రోడ్డుపై ఉన్నారనే నెపంతో ప్రార్థనలో ఉండగా ఇలా అవమానించడం దుర్మార్గం. విద్వేష విషం బుర్ర నిండా నింపుకున్న వారు తప్ప కనీసం మానవత్వం ఉన్న వారు ఎవరూ అలా చేయరు. విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకునే దుర్బుద్ధి ఇలాంటి చర్యలకు ప్రేరేపిస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి చేతిలో ఉన్న డిల్లీ అధికార యంత్రాంగం ఇలా మైనారిటీలను వేధింపులకు గురి చేయడానికి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నది. డిల్లీ పోలీసు అధికారి దుశ్చర్యను ప్రజలంతా ఖండించాలి. పోలీసు అధికారిని కఠినంగా శిక్షించడం ద్వారా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

ఘనంగా వేముల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- ఆత్మకూరు.

అమరచింత మండల కేంద్రంలో శనివారం పాత బస్టాండ్ దగ్గర జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తకోట వేముల శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రేయి పగలు కష్టపడి పంటలు పండించే అన్నం పెట్టే రైతన్నల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు.అమరచింత మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు. కారడి లక్ష్మి కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు.ఈ కార్యక్రమంలో అమరచింత టౌన్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ ,అమరచింత మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి ,బీసీ సెల్ అధ్యక్షుడు విష్ణు అధ్యక్షుడు హనుమంతు ,మక్తల్ నియోజకవర్గం సోషల్ మీడియా తౌపి కుసీనియర్ ,కాంగ్రెస్ నాయకుడు పురం.రాజు ,మాజీ ఎంపీటీసీ తిరుమలేష్.సవరణ రాము దేవరాజు కడేల ఆదినారాయణ హరీష్ రాకేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలి

- మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు
- ఎస్సై హరిప్రసాద్ రెడ్డి



నవతెలంగాణ- పెబ్బేరు

నేరాలు అదుపు చేయడంలో పోలీసులకు ప్రజలు సహకరించాలని ఎస్సై హరిప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని వైశాఖపూర్ గ్రామంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా ప్రమాదాలు జరిగితే కుటుంబాలు వీధిన పడతాయని మైనర్ల తల్లిదండ్రులు దీని విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ప్రతి వాహనదారుడు వాహనాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలని అన్నారు. గ్రామంలో దొంగతనాలు అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఇలాంటి గొడవలు పడకుండా ప్రజలు ఉండాలని వాటి వల్ల కేసులు కోర్టు తదితర ఆర్థిక ఇబ్బందులు ప్రజలకు తలెత్తుతాయని గుర్తు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు గ్రామస్తులు ఆమోదం తెలిపారని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోట్ల బాలచంద్రారెడ్డి, సర్పంచ్ రవికుమార్ తో పాటు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ - మదనాపురం



మండలంలోని దంతనూర్ గ్రామానికీ చెందిన చికెన్ నాయుడుకు ప్రమాదశాత్తుగా గాయాలు అయినట్లు మండల యువజన నాయకులు మదనా పురం మ్యాతర్ల రాజు తెలిపారు.శనివారం నాడు కొత్తకోట నుండి మదనాపురం వైపుగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న నాయుడు తాగిన మైకంలో అనుకోకుండా కెవికే సమీపంలో ఆగిన వాహనాన్ని ఢీకొట్టి నట్లు వివరించారు. వెంటనే అంబులెన్స్ ను పిలిపించి చికిత్స కోసం బాధితుడిని తరలించా మన్నారు. కిందపడ్డ చోటే నాయుడు కాలు నుజ్జునుజ్జు అయిందన్నారు.

ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలి



నవతెలంగాణ- వనపర్తి

ఉపాధ్యాయులకు ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలని టీచర్ ఎమ్మెల్సీ ఏవియన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యనిర్వాహ వర్గ సమావేశం జిల్లా కేంద్రంలోని కేడీఆర్ శిశు మందిరంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్నగర్ టీచర్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టెట్ తో సంబంధం లేకుండా ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలన్నారు. పెండింగ్లో ఉన్న డిఏ లను వెంటనే పరిష్కరించాలని అపరిష్కృత ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగుల జీతాల పట్ల మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే వారు ఉపాధ్యాయ ఉద్యోగ లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ కావలి శ్రీనివాస్, తపస్ జిల్లా అధ్యక్షులు వేముల అమరేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సి జి.విష్ణువర్ధన్, జిల్లా గౌరవ అధ్యక్షురాలు కరుణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి, కర్ణాకర్ గౌడ్ వరప్రసాద్ గౌడ్, శశివర్ధన్, కేశవులు, నాగయ్య గౌడ్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలో మనదే విజయం

- కాంగ్రెస్ పార్టీవి ఆరు గ్యారెంటీలు కావు 420హామీలు
- వనపర్తి మండల సమావేశంలో నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ వనపర్తి

అర్థమైందా ఎన్నికలలో ప్రజాతీర్పు భిన్నంగా ఉండబోతుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. వనపర్తి మండల బి.ఆర్. యస్ పార్టీ కార్యకర్తల సమావేశం అధ్యక్షులు మాణిక్యం అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కె.సి.ఆర్ తెచ్చిన తెలంగాణ లక్ష్యసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిలేని హామీలు రైతు ఋణ మాఫీ,రైతు బంధు,ధాన్యం కొనుగోలు బోనస్ 500 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులెత్తేసిందన్నారు. సాగునీరు కె .సి. ఆర్ పొదుపుగా వాడి రైతులకు ఏప్రిల్ వరకు అందించామని నేడు కాంగ్రెస్ గెలిచిన మరుసటి రోజున కెనాల్స్ ఎండిపోయి రైతులను ఇబ్బంది పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. పార్టీలో మిగిలిన నాయకులు నికార్సైన వారు ఉన్నారని మీ మీద నాకు పూర్తి విశ్వాసం, నమ్మకం ఉందని అంతే విశ్వాసముతో కసిగా పని చేసి పార్లమెంట్, ఎం.ఎల్.సి ఎన్నికలో విజయం సాధించాలని అన్నారు. కాంగ్రెస్ కొత్తగా పనులు చేస్తుందని నమ్మకం లేదని మన హయాములో మంజూరు ఇచ్చిన పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ నాయకులను డిమాండ్ చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి. శ్రీధర్,పి. రమేశ్ గౌడ్ సీనియర్ నాయకులు బి.లక్ష్మయ్య,కురుమూర్తి యాదవ్, జి.రాములు యాదవ్,చెన్న రాములు,కోళ్ల.వెంకటేష్,చంద్రశేఖర్ నాయక్, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్,ఎం.పి.టి.సిలు రంగారెడ్డి, ధర్మానాయక్,ధర్మ శాస్త్రి,శ్రీనివాసులు, రాజేశ్వరి, భానుప్రకాష్, రఘువర్ధన్ రెడ్డి,మాధవ్ రెడ్డి, విష్ణు యాదవ్, కడుకుంట్ల.బాలకృష్ణ,దేవర్ల.నరసింహ,దేవేందర్ నాయుడు,కస్నా నాయక్,కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు రూ.10 వేల పెన్షన్ అమలు చేయాలి

- యూనియన్ జిల్లా కార్యదర్శి నిక్సన్



నవతెలంగాణ - మదనాపురం

50 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా 10000 వేల రూపాయలు నెలకు పెన్షన్ అమలు చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం నాడు కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులు పక్కదారి పట్టించకుండా, నిర్మాణ రంగ కార్మికులకు వర్తింపచేయాలని ఆయన కోరారు. గత ప్రభుత్వము అసెంబ్లీలో ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులందరికీ రాష్ట్ర ప్రభుత్వం మోటార్ సైకిల్లు ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ కు నిధులు విడుదల చేయాలని వెల్లడించారు. పక్క గృహాలు లేని కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా 10 లక్షలు కేటాయించి, ఇండ్ల నిర్మాణం పనులకు నిధులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు రాములు, కార్యదర్శి కృష్ణయ్య, కోశాధికారి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు డిగిరి నారాయణ , కురుమన్న ,రాజు, కురుమయ్య రవి, రాజు, బాలయ్య, కురుమయ్య , శ్రీనివాసులు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సమానంగాసంపద అందాలంటే సోషలిస్టు రాజ్యమే శరణ్యం

నవతెలంగాణ -ఆత్మకూరు

ప్రజలకు సమానంగా సంపద అందాలంటే సోషలిస్టు రాజ్యం రావటమేఏ శరణ్యమని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్ అన్నారు. అమరచింత మండలం కొంకలోని పల్లిలో సిపిఐ మక్తల్ నియోజకవర్గ కార్యకర్తల రెండు రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. పెట్టుబడిదారుల చేతిలో సంపద పోగు పడిందని ఫలితంగా దేశంలో పేదరికం నిరుద్యోగం పెరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నదని ఆరోపించారు. ఐడిపిఎల్, ఎల్ఐసి, ఎయిర్పోర్టులు, రైళ్ళు, విద్యుత్తు సబ్‌స్టేషన్లు అన్నింటిని తదితర ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేశారన్నారు. ప్రజాసేవ లక్ష్యంగా లాభనష్టలతో ప్రమేయం లేకుండా ప్రభుత్వ రంగ సంస్థలు పనిచేస్తాయని వాటిని ప్రైవేట్ పరం చేయటం వల్ల లక్ష్యంగా ప్రజలపై భారం పెంచుతారన్నారు. హక్కులు అడిగితే ఇచ్చేవి కావని పోరాటాల ద్వారా సాధించుకోవాలన్నారు. అందుకు కార్యకర్తలు త్యాగాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు."మానవ పరిణామక్రము", "మార్క్సిస్ట్ మూల సూత్రాలు"అనే అంశాలపై క్లాసులు బోధించారు. తరగతులకు ప్రిన్సిపల్ గా అబ్రహం వ్యవహరించారు.



అంతకుముందు అరుణ పతాకాన్ని సీనియర్ నాయకులు సి నరసింహయ్య శెట్టి ఆవిష్కరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు, అబ్రహం, రాబర్ట్, భాస్కర్ శ్రీహరి, మల్లేష్, కుతుబ్, శ్యాంసుందర్, గోపాల్, గోపాలకృష్ణ, శ్రీరామ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై అయోమయ ఆరోపణలు.,

నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మున్సిపాలిటీలో అవినీతి పై కౌన్సిలర్లు చైర్మన్ వివిధ రకాలుగా అయోమయ ఆరోపణలు చేస్తున్నారు. గత రెండు రోజుల క్రితం కౌన్సిలర్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి చైర్మన్ భర్త కమిషన్ నెల్లూరు అధికారులను తన పరిధిలో పెట్టుకొని నిధులు మున్సిపాలిటీ 19 కోట్లు వస్తే అందులో సగానికి పైగా పనులు చేసుకోకుండా చేసుకున్నారని కౌన్సిలర్ విజయరాముల ఆరోపించారు. రెండో వార్డ్ కౌన్సిలర్ లావణ్య కౌన్సిలర్లకు తెలియకుండా సంవత్సరం పై నుండి 11 లక్షలు శానిటేషన్ ఖర్చులకు ఖర్చు చేశారని బిల్లులు చేశారని ఆరోపించారు. తొమ్మిదో వార్డు కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు





డిజిల్ పోయి 26 లక్షలు జెసిబి కి 44 లక్షలు బిల్లులు చేశారని గౌతమి నర్సరీ బిల్లులు శంషాబాద్ నుండి హరితహారం కోసం చేసిన బిల్లులు 52 లక్షల 927 రూపాయలు అవి తెలియకుండానే బిల్లులు చేసినట్లు ఆయన ఆరోపించారు. స్పందించిన చైర్మన్., అమరచింత మున్సిపాటీలో కౌన్సిలర్లు మీడియా సమావేశం ఏర్పాటు చేసి అమర్చిత మున్సిపాలిటీకి పద్ధతి కోట్లు వచ్చినాయి. దాంట్లో 9 కోట్లు జరిగిందని ఆరోపించారు వాస్తవానికి అమర్చినవి 10 కోట్ల 51 లక్షలు దాంట్లో 9 కోట్ల 777 మిగులుగా ఉన్నట్లు పేర్కొన్నారు ఇదంతా అవిశ్వాస తీర్మానంపై మనసులో పెట్టుకొని ఇలా నింద ఆరోపణ చేయడం తగదని ఆమె పేర్కొన్నారు రాజకుమార్ మాట్లాడుతూ కౌన్సిలర్లు చెబుతున్న లెక్కలు తారుమారుగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. దీంతో మున్సిపల్ పట్టణ ప్రజలు అవినీతిపై మున్సిపల్ ప్రజలు అయోమయానికి గురి అవుతున్నారు.

పరమేశ్వరినీ దర్శించుకున్న నాయకులు



నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మండలం పరిధిలోని చంద్రగట్టు గ్రామంలో వెలసిన పరమేశ్వర స్వామి ఆలయాన్ని టీపీసీసీ అధికార ప్రతినిధి, రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ కే నాగరాజు గౌడ్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ జూరాల ప్రాజెక్టు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఇటి కార్యక్రమంలో అమరచింత మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు శ్యామ్, జిల్లా నాయకులు అయుబ్ ఖాన్, రఘు, గోపాల్, టాకీ ఆంజనేయులు, చంద్రగట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వంశీ చందురెడ్డిని గెలిపించుకుంటాం

- యువజననాయకులు తులసిరాజు



నవతెలంగాణ -ఆత్మకూరు

మక్తల్ నియోజకవర్గం యువజన సంఘ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తులసిరాజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మహబూబ్నగర్ నుండి నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని, అధ్యక్షులు మల్లికార్జున ఖాడ్గె, రాహుల్ గాంధీ ,సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ ,తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వచే ఎన్నికల్లో వంశీ చందర్ రెడ్డినీ అత్యంత మెజార్టీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు. ఇదివరకు ఎమ్మెల్యే ఎన్నికలలో కష్టపడి విజయం సాధించేందుకు కృషి చేశామని ,అదే రెట్టింపుగా కృషిచేసి ఎంపీగా వంశీచంద్ర రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన తెలిపారు. ఇటి కార్యక్రమంలో ఆత్మకూరు యూత్ అధ్యక్షులు రాజు ,అమరచింత యూత్ అధ్యక్షులు శ్యామ్, అమరచింత టౌన్ అధ్యక్షులు చిన్నజే చిరంజీవి ,హరీష్, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్ ,మాజీ అధ్యక్షులు రహమతుల్లా, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మొబైల్ కాజా, రఘు ,వివిధ యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల భూములు ఎడారే : కొంకల్ వెంకటేష్



నవ తెలంగాణ క్రిష్ణా

మండల కేంద్రంలోని హిందూపూర్ గ్రామ శివారులోని నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీ లిఫ్ట్ ఇరిగేషన్ పక్కన నుంచి నీళ్లను తీసుకొని వెళితే ఇక్కడ భూమిలు ఎడారిగా మారే అవకాశం ఉందని కృష్ణ మండల గుడెబల్లూర్ గ్రామ ఎంపిటిసి కొంకల్ వెంకటేష్ ఆరోపించారు, ఆదివారం ఇందుపూర్ శివారులో నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీ యాజమాన్యం కృష్ణానది నుంచి గుడెబల్లూర్ ప్రభుత్వ లిఫ్ట్ ఇరిగేషన్ కు వచ్చే నీటిని లిఫ్ట్ పక్క నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నీటిని తీసుకుని వెళ్ళటకు పనులను ప్రారంభించిందని ఆయన ఆరోపించారు, ఈలిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మండలంలోని హిందూపూర్, గుడిబల్లూర్, కున్సి, గ్రామాలకు సుమారు 3500 ఎకరాలకు ఆయకట్టుకు సాగునీరు పారుతోందని మరియు ఇక్కడనే కంపెనీ నీటిని తీసుకువెళ్లడం మరియు లిఫ్ట్ ఇరిగేషన్ పక్కనే కంపెనీ వ్యర్థాలను వదలడానికి విడిచిన పైపులైన్ ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ కి చేరుకుంటాయని దాని ద్వారా ఇక్కడ ఉన్న భూమిలు మీరు అందగా అందిన నీటిలో కాలుష్యం కెమికల్ ఉండడం ద్వారా సాగు భూములు ఎడారిగా మారే అవకాశం ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు, జాతీయ సంపద అయిన కృష్ణ నది నుంచి కంపెనీకి నీళ్ల తీసుకువెళ్లడంపై గుడెబల్లూర్ గ్రామ రైతులు, మండల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు, వెంటనే కంపెనీ యజమాన్యం తాను చేస్తున్న పనులను ఆపేయాలని లేనియెడల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో పాటు పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు.

ఘనంగా మహాశివరాత్రి సంబరాలు..

నవతెలంగాణ - ఊరకొండ

ఊరుకొండ మండల పరిధిలోని మాదారం గ్రామంలో మహాశివరాత్రి సంబరాలు ఘనంగా నిర్వహించారు. శనివారం మండల పరిధిలోని మాదారం గ్రామంలో గల శ్రీ శివ పార్వతి సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణోత్సవాన్ని పాపిశెట్టి కృష్ణవేణి చంద్రమోహన్ దంపతులు అంగరంగ వైభవంగా భక్తులకు చూపరులకు కమనీయంగా నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి దాతలు గుమ్మడవెల్లి ఉమారాణి శ్రీనివాసులు, స్వాతి వంశీకృష్ణ, పాపిశెట్టి కృష్ణవేణి చంద్రమోహన్, రోహన్, ధ్యాప వీరా రెడ్డి, కటికం భాస్కర్ గౌడ్, పెద్ద బాలకిష్టయ్య గౌడ్, కటికం రాజేందర్ గౌడ్, తేనేటి సత్యనారాయణ రెడ్డి, తంబళ్ల జగతయ్య, జ్యోతి శంకర్, విమల అల్వాల్ రెడ్డిలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో గ్రామ నుండే కాక పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాదారం గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్తులు, భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



మరోసారి మానవత్వాన్ని చాటిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- అచ్చంపేట

మూడు రోజుల క్రితం అవసరం కుంట గ్రామానికి చెందిన మహిళ గర్భ సంచి సమస్యతో బాధపడుతూ అచ్చంపేట ఆస్పత్రికి వచ్చారు. అందుబాటు లో ఉన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆస్పత్రిలో గర్భసంచి ఆపరేషన్ చేసి మహిళకు ప్రాణం పోశారు. మళ్లీ శనివారం పట్టణానికి సంబధించిన మైనార్టీ నిరుపేద బాలిక కడుపునొప్పితో బాధపడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆస్పత్రికి వెళ్లి బాలికకు అపెండిక్స్ ఆపరేషన్ చేసి బాలికను కాపాడారు. మరోసారి ఎమ్మెల్యే మానవత్వాన్ని చాటారు. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్‌కు బాబునాయక్ ఎంపిక

నవతెలంగాణ- అచ్చంపేట



మండల పరిధిలోని దేవుల తండా గ్రామానికి చెందిన సభావాట్ బాబు నాయక్ జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఎంపికయ్యాడు. 68వ జూనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ ఈ నెల 10 నుండి 14 వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరగనున్నాయి. టోర్నమెంట్లో జాతీయ రిఫరీ పరీక్షకు ఎంపిక అయినట్లు బాల్ బ్యాడ్మింటన్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.భాస్కర్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ- కల్వకుర్తి

ప్రతి విద్యార్థిని చదువుల తల్లి సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షులు శివకుమార్ అన్నారు. నెహ్రూ యువ కేంద్రం, వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో శనివారం నారీశక్తి ఫిట్నెస్ రన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా ప్రభుత్వాలు ప్రోత్సహించాలని కోరారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల హక్కుల కోసం మరిన్ని ప్రత్యేక చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

శనీశ్వర స్వామికి తిల తైల అభిషేక పూజలు



నవతెలంగాణ- బిజినేపల్లి

మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో మాఘమాసం శనివారం చతుర్దశి నాడు శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ మాఘ మాసంలో శనేశ్వర స్వామికి, పరమ శివునికి పూజలు చేయడం విశేషపుణ్య ఫలితమన్నారు. మాఘ మాసంలో శనివారం అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి అమావాస్య తిథులు రావడం ప్రత్యేకత అన్నారు. భక్తుల జన్మ రిత్యా, గోచార రీత్యా అర్ధాష్టమ శని, అష్టమశని, ఏలినాటి శనిగ్రహదోషాలు తొలగుటకు, శనిగ్రహ శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వులనూనె, జిల్లేడుపూలు, జమ్మి ఆకులతో ఈరోజు పూజించారన్నారు. బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తెల్లవారు జమున నుండి స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు, అష్టోత్తర, అర్చనలు పూజలు చేశారు. శివ మాల ధారణ స్వాములు దీక్షను విరమింపజేశారు. పరమశివుని పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలరావు, గ్రామ ఆలయ కమిటీ సభ్యులు, వీరేశర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, జయంత్, సాయి, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తల్లిదండ్రుల కలల కోసం నిత్యం శ్రమించాలి

- జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు



నవ తెలంగాణ-కందనూలు

జన్మనిచ్చిన తల్లిదండ్రుల కలలను నిజం చేసేందుకై నిత్యం శ్రమించాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కోచ్ మల్లేష్ నేతృత్వంలో నిర్వహించబడుతున్న ఈనాడు సీఎస్ఆర్ లక్ష్య అథ్లెటిక్స్ శిక్షణా శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. కార్యక్రమంలో భాగంగా క్రీడాకారుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడాకారులుగా రాణించాలంటే విద్యార్థి జీవితంలో ఎటువంటి వ్యసనాలకు లోనుకాకుండా, జన్మనిచ్చిన తల్లిదండ్రుల కలలను నిజం చేసేందుకై నిత్యం శ్రమించాలన్నారు. అందుకు అథెటిక్స్ ద్వారా క్రమశిక్షణతో సాధన చేస్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. మట్టిలో మాణిక్యాలుంటాయని నమ్మి ఈనాడు వారు క్రీడాకారులకు చేయూతనిస్తున్నందుకు ఈనాడు యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

13న ఉచిత కంటి చికిత్స (ఆపరేషన్) శిబిరం

నవతెలంగాణ-కందనూలు

జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో మార్చి 13న బుధవారం ఉదయం 9గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పొరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆస్పత్రి, ఎనుగొండ, మహబూబ్‌నగర్‌కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. రోగులకు జిల్లా ఆస్పత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు, సాధారణ పరీక్షలు, కరోణ పరీక్షలు ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. రోగులకుపై పరీక్షలు అన్ని కూడా ఒకరోజు ముందే చేయించుకుని, కంటి ఆపరేషన్‌కు అర్హులై ఉంటేనే పంపబడును. వివరాలకు 9440454284, 8106333324 నెంబర్‌లను సంప్రదించాలని కోరారు.

సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ ఓఎస్‌డీగా వంశీకృష్ణారెడ్డి

నవతెలంగాణ-తెలకపల్లి



మండల పరిధిలోని చిన్నముద్దునూరు గ్రామానికి చెందిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ వంశీకృష్ణారెడ్డిని ఆదిలాబాద్ జిల్లా సెంట్రల్ ట్రైబల్ యూనివర్సి టీ గిరిజనుల ఆరాధ్య దైవం సమ్మక్క సారక్క ఓఎస్‌డీగా రాష్ట్ర ప్రభుత్వం నియమించడంపై మండల కేంద్రానికి చెందిన సీఎల్ఆర్ విద్యా సంస్థ అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి, కార్యదర్శి కిషోర్‌కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వి.రాజా మహేందర్ రెడ్డిలు శనివారం హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓఎస్‌డీ వంశీకృష్ణారెడ్డి సీఎల్ఆర్ విద్యాసంస్థలో పూర్వ విద్యార్థి అని వారు మరిన్ని పదవులు అధిష్ఠించాలని ఈ సందర్భంగా వారు కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వంశీకృష్ణారెడ్డి రెడ్డికి వారు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

నిబంధనలు గాలికి..!

నిబంధనలు పాటించని ఎంఎన్‌జీ వైన్స్, పర్మిట్ రూమ్ లేక స్కూల్ ఆవరణంలో మద్యం సేవిస్తున్న ప్రియులు, ఎక్సైజ్ అధికారులకు ఇవన్నీ ఏం పట్టకుండా నిబంధనలు గాలికి, పర్మిట్ రూమ్ లేనందున అధికారి దృష్టికి తీసుకెళ్లిన విలేకరికి తప్పుడు సమాచారం ఇచ్చిన ఎక్సైజ్ సీఐ అధికారి.

- పర్మిట్ రూమ్ లేకుండా వైన్స్ నిర్వహణ
- భారీగా బల్క్ అమ్మకాలపై దృష్టి
- అధికారుల పర్యవేక్షణ శూన్యం

నవతెలంగాణ - ఉప్పునుంతల

మొదటగా నూతనంగా వైన్స్ ఏర్పాటుకి రాష్ట్ర ప్రభుత్వం, ఎక్సైజ్ ఉన్నత అధికారుల నిబంధనల ప్రకారం ముందస్తు వైన్స్ పర్మిషన్‌కి వివిధ నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే పర్మిషన్ లైసెన్స్ జారీ చేయవలసిన ఎక్సైజ్ అధికారులు అవేమీ పరిశీలించకుండా వైన్ షాప్‌కి ఒక పర్మిట్ రూమ్ ఉండాలన్న నిబంధన ఉన్న అవేమి ఏర్పాటు చేయకుండా వైన్స్ యజమాన్యంతో చేతులు కలిపి చూసి చూడనట్లు పర్మిట్ రూమ్ లేకపోతే ఏం కాదులే అన్నట్లు కొనసాగుతున్న వైన్స్‌పై అధికారుల తీరు పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల కేంద్రంలో ఎంఎస్‌జీ వైన్స్ యజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహణ కొనసాగుతూ దర్శనమిస్తున్న ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. పలువురు మండల ప్రజలు వైన్స్‌కు పర్మిట్ రూమ్ లేకుండా నిర్వాణ ఎలా కొనసాగుతుందంటూ పలువురు మాట్లాడుకుంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. మద్యం ప్రియులకు పర్మిట్ రూమ్ లేకుండా మద్యం అమ్మకాలు జరిపి చేతులు దులుపుకొని ఏమి పట్టనట్లు వ్యవహరిస్తూ కొనసాగిస్తున్నారు. పర్మిట్ రూమ్ లేకపోవడంతో బయటి ప్రదేశాలలో మద్యం తాగి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తే వారికి చిక్కి ఇబ్బందులకు గురవుతున్నట్లు మద్యం ప్రియులు వాపోతున్నారు. కావున సంబంధిత శాఖ ఎక్సైజ్ అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ కొనసాగించి తనఖీలు నిర్వహించి బయటి ప్రదేశాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



పర్మిట్‌రూమని చెబుతున్న నివాస గృహం..



వైన్స్‌కి వెనుక భాగంలో మొత్తం పర్మిట్ రూమ్ ఉంది..



పర్మిట్ రూమ్ పర్మిషన్‌కి ప్రభుత్వానికి ఐదు లక్షల ఫీజు ముట్టింది లైసెన్స్ తీసుకున్నారు పర్మిట్ రూమ్ నిర్వహించకపోతే వైన్స్ నిర్వహణ ఆదాయం తగ్గుతుంది పర్మిట్ రూమ్ వినియోగంలోకి తెస్తాం మద్యం వినియోగదారులను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం.

– బరిగేల జనార్ధన్, ఎక్సైజ్ శాఖ సీఐ

పర్మిట్ రూమ్ లేకుండా నిర్వహణ..



మండల కేంద్రంలో ఎంఎస్‌జీ వైన్స్ షాపులో పర్మిట్ రూమ్ లేకుండా నిర్వహణ కొనసాగుతుంది. సంబంధించిన శాఖ అధికారులు చొరవ తీసుకొని నిబంధనల ప్రకారం విశాలమైన గదిలో కుర్చీలు టేబులతో పర్మిట్ రూమ్ ఏర్పాటు చేసి వాష్ రూమ్ సౌకర్యా లు కల్పించి మద్యం ప్రియులకు ఇబ్బందులు లేకుండా వినియోగంలోకి తేవాలి.

– పేరుముల వెంకటయ్య, తిర్మలాపూర్ గ్రామస్తుడు

ప్రజలను కష్టాలను తీర్చాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం

- గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క
- ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం ప్రారంభం

నవతెలంగాణ- అచ్చంపేట

ప్రజలందరినీ కష్టాల నుంచి విముక్తి చేయాలనేదే మా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో అనుష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్, శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై వారు సంయుక్తం





గా నిర్వహించిన ఉచిత కంటి పొర శస్త్రచికిత్స శిబిరాన్ని శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్క, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి కంటి శస్త్ర చికిత్స శిబిరాన్ని, మొబైల్ వెహికల్ సర్జికల్ క్లీనిక్‌లను ప్రారంభించారు. మంత్రి వైద్యులతో కంటి పరీక్షను చేయించుకున్నారు. వివిధ గ్రామాల పేద ప్రజలు ఉచిత కంటి శస్త్ర చికిత్సను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మారుమూల ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని కూడా అందించడం పట్ల అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారిని అభినందించారు. ప్రజలు ఈ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. గ్రామానికి చెందిన జలంధర్ రెడ్డి తమ సొంత గ్రామమైన మాచారంలో గుడి, బడితో పాటు గ్రామానికి అవసరమైన మౌలిక వసతులను



సమకూర్చిన గొప్ప వ్యక్తి అభివర్ణించారు. రాబోయే రోజుల్లో ఈ గ్రామంలో మరెన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. చాలా ఏళ్లుగా ప్రజలు ఎదురుచూసిన ప్రజా సంక్షేమ కాంగ్రెస్ పాలన వచ్చిందన్నారు. ప్రజలందరినీ కష్టాల నుంచి విముక్తి చేయాలనేదే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలకు ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో అమ్రాబాద్ జడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ అనురాధ, ఎంపీపీ శ్రీనివాసులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజేందర్, న్యాయవాది, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేల ఇంటి ముందు ధర్నాలను విజయవంతం చేయండి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం బత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి ఇప్పటికీ చాలీచాలని వేతనాలతో పూట గడవడమే కష్టంగా ఉన్న ఈ పరిస్థితులలో 6 నెలలుగా వేతనాలు అందకపోవడంతో గ్రామపంచాయతీ సిబ్బంది దుర్భరమైనటువంటి జీవితాన్ని గడుపుతూ ఉన్నారన్నారు. అదేవిధంగా జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని



రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని ఈనెల 11వ తేదీన అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి నియోజకవర్గాలలో ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీసుల ముట్టడి కార్యక్రమం, 12వ తేదీన నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆఫీస్ ముట్టడి ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ పని విజయవంతం చేయాలన్నారు. అప్పటికిని డిమాండ్లు నెరవేరకపోతే ఈనెల 21వ తేదీన ఛలో కమిషనరేట్ హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మొట్ట మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్, అశోక్, వెలుగొండ రాములు, బాలరాజు, బాలస్వామి, పరశురాములు, ఇసాక్, మహబూబ్, కృష్ణయ్య, స్వామి, మల్లేష్, మైబూస్, బిక్షపతి, మైపాల్, కృష్ణయ్య, చంద్రమౌళి, బాలమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎంపీ టికెట్ డాక్టర్ మల్లురవికి ఇవ్వాలి

- తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్ మున్సికి వినతి

నవ తెలంగాణ- కందనూలు

సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలే శిరోధాన్యంగా సమాజం పట్ల సంపూర్ణ అవగాహనతో కులమత బేధం లేకుండా అన్ని వర్గాల



ప్రజలు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని కోరుకునే వ్యక్తి కాంగ్రెస్ పార్టీతోనే సమాజానికి మేలు జరుగుతుందని నమ్మిన వ్యక్తి పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీకి ఎల్లవేళలా తోడ్పాటును అందించిన వ్యక్తి ఎంపీగా పనిచేసిన అనుభవం, ఒకసారి ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఐదు నియోజకవర్గాల్లో గెలిపించేందుకు కృషి చేసిన డాక్టర్ మల్లురవికే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలని, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి వివిధ నియోజకవర్గాల నుంచి ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందులో ముఖ్యులు టీపీసీసీ మెంబర్ కోలన్ వల్లభరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎండి.హబీబ్ రెహ్మాన్, రాష్ట్ర దళిత ఉద్యమాల నాయకులు వంకేశ్వరం నిరంజన్, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఖ్యాతి విజయ్ కుమార్ రెడ్డి, వివిధ మండలాల నుంచి నాయకులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ టికెట్ డాక్టర్ మల్లు రవికి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్ మున్సికి శనివారం హైదరాబాదులో తన నివాసంలో కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమెతో టీపీసీసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగినేని జగదీశ్వరుడు, కొల్లాపూర్ బ్లాక్ అధ్యక్షులు రాము యాదవ్, కొల్లాపూర్ మండల అధ్యక్షులు పరుశరామ్ నాయుడు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలే శిరోధాన్యంగా



సమాజం పట్ల సంపూర్ణ అవగాహనతో కులమత బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని కోరుకునే వ్యక్తి కాంగ్రెస్ పార్టీతోనే సమాజానికి మేలు జరుగుతుందని నమ్మిన వ్యక్తి పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీకి ఎల్లవేళలా తోడ్పాటుని అందించిన వ్యక్తి ఎంపీగా పనిచేసిన అనుభవం ఎమ్మెల్యే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎంపీగా పనిచేసిన అనుభవం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఐదు నియోజకవర్గాల్లో గెలిపించేందుకు మల్లు రవి కృషి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లాపూర్ టౌన్ అధ్యక్షులు కాంతారావు, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, కోడేర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, వీపనగండ్ల మండల అధ్యక్షులు బీరయ్య యాదవ్, పెంట్లవెల్లి మండల అధ్యక్షులు నరసింహ నాయుడు, కొల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సంపంగి నరసింహ, వెంకట్‌స్వామి పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

- జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తారాసింగ్

నవతెలంగాణ - ఉప్పునుంతల

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తారా సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ పరిశీలించి ల్యాబ్లో చేస్తున్నటువంటి పరీక్షల గురించి తెలుసుకోవడం జరిగింది. ల్యాబ్ రికార్డులను పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్ సందీప్‌కు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, స్టాఫ్ నర్స్ వెంకటమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.



పుణ్యక్షేత్రము నందు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ -వంగూరు



మహాశివరాత్రి పురస్కరించుకొని పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు సౌకర్యార్థం ఉండాలని శ్రీశైలంలో పద్మశాలి సత్రం దగ్గర ఉచిత వైద్య శిబిరాన్ని వంగూరు మండలానికి చెందిన డాక్టర్ సిలువేరు శ్రీనివాసులు తల్లిదండ్రులు మల్లమ్మ, మల్లప్పల జ్ఞాపకార్థంతో పేదలకు ఉచితంగా వైద్యంతో పాటు మందుల పంపిణీ చేశారు. గత 13 సంవత్సరాల నుండి మహాశివరాత్రికి, మధ్యలో రెండు సార్లు ఈ విధంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా మూడు రోజులపాటు ఉచిత వైద్యంతో పాటు మందులు కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



రవన్న 8వ వర్ధంతి వేడుకలు

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో శనివారం రవన్న 8వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ విప్లవ వీరుడు పోరాటాల పెద్దన్న సుదీర్ఘ కాలం అజ్ఞాత జీవితం గడిపి ఎంతో మందిని ఉద్యమాలకు అందించి ప్రభుత్వ నిర్బంధాలు ఎదుర్కొని ప్రజా ఉద్యమాలకు వెన్నెముకగా నిలిచిన రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) 8వ వర్ధంతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి రాము, డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు జయ, లక్ష్మి, మండల కార్యదర్శి, పార్టీ డివిజన్ మండలాల గ్రామాల ముఖ్యనాయకులు పాల్గొన్నారు. నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో మాజీ సర్పంచ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో రవన్న 8వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

'ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి'



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రజలు ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకే, శాంతియుత వాతావరణంలో లోక్‌సభ ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో(ఐటీపీపీ) ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అలాగే ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వ హించడమే లక్ష్యమని సీఐ చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఉట్కూర్ తిప్రాస్ పల్లి గ్రామలలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వ హించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలలో ఆత్మ విషయాన్ని విశ్వా సాన్ని పెంపొందించేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తామని, అలాగే ప్రజలం దరికీ జిల్లా పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ప్రజల్లో ధైర్యాన్ని కల్పించడానికి ఫ్లగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి.శ్రీనివాసులు, కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహా శివరాత్రి వేడుకలు



నవ తెలంగాణ - ఊట్కూర్

మహా శివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పరమేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం నుండి భక్తులు శివయ్యను దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా శివలింగానికి పంచామృత అభిషేకం, హోమం, శివపార్వతుల కళ్యాణం, భజన, జాగరణ చేశారు. గ్రామ భక్తుల సహాయ సహకారాలతో అన్నదానం నిర్వహించారు. గ్రామ పూజారి నర్సింహాచారి శివ పార్వతుల కళ్యాణం తిరుమలేష్ దంపతులచే చేయించారు. ఈ కార్యక్రమంలో వడ్ల నారాయణ, కమ్మరి ఆంజనేయులు, సుధాకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, డి.కృష్ణయ్య, హెచ్.నర్సింహా, గోవింద్ రెడ్డి, ఆశప్ప, నర్సింహా రెడ్డి, బ్రమ్మయ్య, రవి, నారాయణ, కిష్టప్ప, తిమ్మప్ప, శ్రీనివాస్, దత్తప్ప పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తికి ఎమ్మెల్యే పరామర్శ



నవ తెలంగాణ - ఊట్కూర్

హైద్రాబాద్‌లోని మలక్‌పేట్ కేర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మండల పరిధిలోని నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరామర్శించారు. పేషంట్ ఆరోగ్య విషయంపై వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం పేషంటుకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత డాక్టర్స్‌ను ఎమ్మెల్యే సూచించారు.

విజేతలకు బహుమతులందజేత



మక్తల్ : మార్చి 8 మహిళా దినోత్సవం పురస్కరించుకొని, మక్తల్ ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాస్థాయి మహిళల ఖోఖో పోటీలలో 14 మహిళా జట్లు పాల్గొని గెలుపొందిన విజేతలకు రాష్ట్ర బీజేపీ నాయకులు బి.కొండయ్య ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను ప్రధానం చేశారు. గెలుపొందిన విజేతలు ప్రథమ స్థానం కల్వకుర్తి జట్టుకు నగదు రూ.10వేలు, ద్వితీయ స్థానం కర్ని జట్టుకు నగదు రూ.5వేలు మెమోటోలను, తృతీయ స్థానం నాగర్‌కర్నూల్ జట్టుకు ట్రోఫీ, మెడల్స్‌ను అందజేసి, 20మంది మహిళల పీఈటీలను ఘనంగా సన్మానించి, ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి.గోపాలం తన స్వంత రూ.40వేల ఖర్చుతో మహిళలకు ఖోఖో క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమని గోపాళంను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్గొన్న 14 మహిళా జట్లకు ప్రోత్సాహ బహుమతులను అందజేశామన్నారు. ఈ క్రీడలలో కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, పెద్దపల్లి, ధన్వాడ, వనపర్తి, కున్సి, కర్ని, మక్తల్ సాయి జ్యోతి, ఎస్సీ గర్ల్స్ హాస్టల్, గవర్నమెంట్ స్కూల్, బాయ్స్ హై స్కూల్, శాంతినికేతన్, తిమ్మజిపేట్ పాల్గొన్నాయని, సాయి జ్యోతి ఉన్నత పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పీఈటీలు, రూప, సౌమ్య, స్వరూప, రెహనా బేగం, పుష్ప, శిల్ప, దీప, మీణ కుమారి, శ్రీలత, దేవకమ్మ, శశికళ, వరలక్ష్మి, జయ, ఉషమ్మ, అమ్రేష్, దామోదర్, శివశంకర్ రెడ్డి, రమేష్, భాస్కర్, వెంకటేష్, సింధు, అనిత, సుష్మ, ఇందు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు



నవ తెలంగాణ - ఊట్కూర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుమూల తిరుపతిరెడ్డి ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని శ్రీరామ్ నగర్‌లో శివాలయంలో శివాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొక్కు లింగం, మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.కె.జలాల్ చందాపురం రవికుమార్, మల్లెపల్లి అశోక్, నరసింహ, రాజు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా నీటితొట్లు

- నీటి వసతి కల్పించడంలో ఏళ్ల తరబడి నిర్లక్ష్యం
- ప్రతి సంవత్సరం వేసవిలో మూగజీవాలకు తాగునీటికి తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు



నవ తెలంగాణ - నర్వ

మూగజీవాల దాహార్తిని తీర్చడానికి గ్రామాల్లో నీటితొట్లను నిర్మించిన అధికారులు.. వాటి నిర్వహణను మరిచారు. లక్షలు వెచ్చించి నిర్మించిన నీటి తొట్లు నేడు పూర్తిగా నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరాయి. వేసవికాలం సమీపిస్తుండటంతో సమయానికి నీరు లభించక మూగజీవాలు గోసపడుతున్నాయి. మండలంలోని 20 గ్రామపంచాయతీల్లో ఒక్కొక్క గ్రామానికి సుమారుగా 1 నుంచి 2 నీటితొట్లను ఉపాధి హామీ నిధులతో నిర్మించారు. ఒకటి, రెండు చోట్ల మినహా నీటి తొట్లన్నీ అలంకారప్రాయం గానే మారాయి. నర్వ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నిర్మించిన నీటితొట్లు వినియోగంలో లేకపోవడంతో పూర్తిగా నిరుపయోగంగా మారాయి. ఉపాధి హామీ సిబ్బంది విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో కార్యాలయం ముందు నిర్మించిన నీటి తొట్టి నిరుపయోగంగా మారి చెత్తాచెదారంతో నిండి డంపింగ్ యార్డ్‌గా దర్శనమిస్తుంది. అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరించడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెల దప్పికను తీర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నీటితొట్ల నిర్మాణం చేపట్టింది. కానీ నేడు ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయింది. నీటితొట్లను నిర్మించిన అధికారులు వాటికి నీటి సరఫరా సౌకర్యం కల్పించపోవడంతో నేడు అవి పూర్తిగా నిరుపయో గంగా మారుతూ శిథిలావస్థకు చేరుతున్నాయి. రైతులు తమ పశువులకు, గొర్రెలకు, మేకలకు నీరు తాపడానికి దూర ప్రాంతాల్లో ఉన్న చెరువులు, కుంటలను ఆశ్రయించాల్సి వస్తోంది.

ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి తొట్లకు నీటి సౌకర్యం కల్పించాలని, వేసవిలో మూగజీవాల దాహార్తి తీర్చాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

గ్రామ పంచాయతీలకు అప్పగించాం..

గతంలో ఎస్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా ఆయా గ్రామాలలో నిర్మించిన నీటి తొట్ల నిర్మాణ పనులు పూర్తయిన అనంతరం గ్రామ పంచాయతీలకు అప్పగించడం జరిగింది.ప్రస్తుతము వాటి నిర్వహణ గ్రామ పంచాయతీల పరిధిలో ఉంది.ఈ రెండు మూడు సంవత్సరాల్లో ఏ గ్రామంలో కూడా కొత్తగా నీటి తొట్ల నిర్మాణ పనులు చేపట్టడం జరుగలేదు.

- యాదవ రాజు, ఇన్‌ఛార్జి ఏపీఓ, నర్వ మండలం

నీటి తొట్లను వినియోగంలోకి తేవాలి..



గ్రామాల్లో నిర్మించిన నీటి తొట్లు అలంకార ప్రాయంగానే మారా యి. ఎండలు ప్రారంభం కావడంతో పశువులకు నీరు దొరకడం లేదు.గ్రామాల్లో నిర్మించిన నీటితొట్లు నీటి సరఫరా లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. రైతులు పశువులకు నీటిని తాపించేందుకు చెరువులు, కుంటలను ఆశ్రయించాల్సి వస్తోంది. అధికారులు స్పందించి నీటితొట్లను వినియోగంలోకి తీసుకురావాలి.

- కందుకూరు శ్రీనివాసులు, రైతు రాయికోడు.

కేసీఆర్‌తో ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ పొత్తు సిగ్గుచేటు



మక్తల్ : రాజ్యాంగాన్ని మార్చాలని మాట్లాడిన మాజీ సీఎం కేసీఆర్‌తో బీఎస్పీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ పొత్తు సిగ్గుచేటని డీఎస్పీ నాయకులు దశరథ్ కుమార్ అడ్వకేట్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన మక్తల్‌లో మాట్లాడుతూ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ పొత్తులు ఎత్తులు అనేది రాజకీయాలలో సర్వసాధారణమే కావచ్చు. కానీ మిమ్మల్ని ఓ పార్టీ అధ్యక్షుడిగా కంటే ఎక్కువగా ఈ రాష్ట్ర ప్రజలు విద్యార్థులు ప్రజా సంఘాల వాళ్ళు ఒక విశ్వసనీయ వ్యక్తిగా మిమ్మల్ని చూశారని పేర్కొన్నారు. కానీ ఏదైతే ప్రజలలో మొదటి నుండి ఉన్న అనుమానాలు ఉన్నాయో బీఆర్ఎస్ వదిలిన బాణం అని దళితుల ఓట్లు చీల్చడానికి కేసీఆర్ కుట్రపూరిత ప్రణాళికలో భాగంగా తమరి యొక్క రాజకీయ ప్రవేశం జరిగిందని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినట్టుగానే బీఎస్పీ రాష్ట్రంలో బీజేపీ అనుబంధ పార్టీ బీఆర్ఎస్‌కి మీ పార్టీ మద్దతు ఇచ్చిందని ఇంతకాలం మేధావులు విద్యార్థి నిరుద్యోగులు అనుకున్నది నిజం అయిందన్నారు. స్వరాష్ట్ర తెలంగాణ దశాబ్దకాల పరిపాలనలో తెలంగాణ ప్రజల్ని విద్యార్థులని నిరుద్యోగుల్ని ప్రత్యేకంగా దళితులని కుట్రపూరితంగా అణచివేసిన వ్యక్తి కేసీఆర్, ఆయా వర్గాలు మీ మీద పెట్టుకున్న విశ్వాసాన్ని నమ్మకాన్ని వమ్ము చేస్తూ మీ వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం, ఎదుగుదల కోసం ఇన్నాళ్లూ మీరు ఆడిన రాజకీయ నాటకానికి, బాగానే తెరదించారు. కానీ ఈ మూడు నెలల్లో బీఆర్ఎస్‌లో కానీ, కేసీఆర్‌లో ఏ మార్పు చూశారో, మీ పొత్తు వల్ల తెలంగాణ సమాజానికి ప్రయోజనమా? మీ వ్యక్తిగత ప్రయోజనమా? కచ్చితంగా తెలంగాణ సమాజానికి సమాధానం చేపాల్సిందేనన్నారు. ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా పొత్తు పెట్టుకునే హక్కు మీకు ఉండవచ్చు కానీ, ఇన్నాళ్లు విద్యార్థి, నిరుద్యోగులు, దళితులు, బడుగు బలహీన వర్గాల పేరు చెప్పి రాజకీయం చేసిన మీరు,ఆ సమాజానికి సమాధానం చెప్పిన తర్వాత పొత్తులు ఎత్తులు, జిత్తులతో ఎంపీ అవుతారా, కేంద్రమంత్రి అవుతావా అది మీ వ్యక్తిగతం కానీ ఇన్నాళ్ల కేసీఆర్ తోటి పోరాడింది మీ యొక్క వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆడిన నాటకంగా తేటతెల్లమైందన్నారు. కాన్షిరాం ఐడియాలాజి పనివధానం గంగలో తొక్కి ప్రవీణ్ వ్యక్తిగత నిర్ణయాలతో కాన్షిరం ఐడియా లాజిక్ వ్యతిరేకంగా పనిచేస్తూ బహుజనులకు రాజ్యాధికారాన్ని దూరం చేస్తు, కన్షిరాన్ని కంప్లీట్ గా చంపడానికి ఈరోజు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కంకణ బద్దులై ఈ రాష్ట్రంలో మునుగోడు ఎలక్షన్లనే లోపాతిక ఒప్పందం బయటపడింది కానీ ఈరోజు స్వయంగా తానే వెళ్లి కలవడంతో ఆయన నిజ స్వరూపం బయటపడింది సబ్బండ కులాలు సాధించుకున్న తెలంగాణ గడ్డమీద ఎస్సీ ఎస్టీ బీసీలకు స్వశక్తితో స్వరాజ్య పదివేల కిలోమీటర్ల పాదయాత్ర విజయమే ఫలితమే ధర్మ సమాజ్ పార్టీ డా.విశారదన్ మహరాజ్ తోనే ఒక దశాబ్ద కాలంలో బహుజనుల రాజ్యం వస్తుంది గుర్తుపెట్టుకోండన్నారు.

వంశీ చంద్ రెడ్డిని గెలిపించాలి



నవ తెలంగాణ - ధన్వాడ

పాలమూరును మరో కోనసీమగా మార్చే ప్రయత్నంలో భాగంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాలమూరు ప్రజా గోస, పాలమూరు ప్రజా సమస్యల గురించి పరిపూర్ణ అవగాహన గల యువకుడు, విద్యావేత్త, మాజీ శాసనసభ్యులు రైతు కుటుంబ నేపథ్యం గల డాక్టర్.చల్లా వంశీచంద్ రెడ్డిని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పెద్దలు కె.సి.వేణుగోపాల్ నిన్న అధికారికంగా ప్రకటించిన సందర్భంగా శనివారం నారాయణపేట నియోజకవర్గం ధన్వాడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని ఆనందంతో నృత్యం చేస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో నియోజకవర్గ బాధ్యులు కుంభం శివకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో వంశీచంద్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, సోనియా గాంధీకి ఇట్టి గెలుపును కానుకగా ఇచ్చి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసుకుంటామని అంత వరకు ఏమరపాటుకు తావు లేకుండా, అలసత్వానికి తావివ్వకుండా మూకుమ్మడిగా పార్టీ శ్రేనులందరు ఏకతాటి పైకి వచ్చి వంశీచంద్ రెడ్డి గెలుపుకై ఆహర్నిషలు కష్టపడతామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ధన్వాడ కాంగ్రెస్ మండల అధ్యక్షుల కే.నరహరి ముదిరాజ్, జత్రం లక్ష్మయ్య, రామచంద్రయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

దేశంలో రాజ్యాంగం, లౌకికత్వానికి ప్రమాదం : బీఎస్పీ

నవతెలంగాణ - ధన్వాడ

దేశంలో రాజ్యాంగానికి, లౌకికత్వానికి పొంచి ఉన్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొనే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీ, భారాస పార్టీలు కలసి పోటీ చేయనున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ తెలిపారు. శనివారం ధన్వాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుజన సాధికారత, రక్షణలే భవిష్యత్ లక్ష్యంగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడం కోసమే బీఎస్పీ, భారాస పార్టీల మధ్య పొత్తు కుదిరిందన్నారు. బీజేపీ పాలనలో లౌకికత్వం ప్రమాదంలో పడిందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రహస్య ఒప్పందంతో రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల్లో విజయం కోసం పార్టీలు వ్యూహాలను మార్చుకోవడం సర్వసాధారణమన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రతి పక్షంలో ఉన్న పార్టీలన్నీ తమ ప్రస్థానంలో ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకొని ఎదిగినవేనని స్పష్టం చేశారు. ఇతర పార్టీలు కలిసినప్పుడు ఎన్నడూ మాట్లాడని కొందరు స్వార్థపూరితంగా బీఎస్పీ, భారాస కూటమిని నిందించడం హాస్యాస్పదమన్నారు. కూటమిగా ఏర్పడడం సరైందో కాదో చరిత్రనే సమాధానం చెబుతుందని అన్నారు. జన్వాడలో ప్రార్థన మందిరంపై దాడి జరిగితే ముఖ్యమంత్రి స్పందించలేదని విమర్శించారు.



మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల వెనుక ముఖ్యమంత్రి హస్తం..

మంత్రి కొండా సురేఖ తనను గుండా అంటూ, బీఎస్పీని అసాంఘిక శక్తుల ముఠాగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా మాట్లాడకుండా మంత్రులతో తనపై తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో మతపరమైన స్వేచ్ఛ లేకుండా పోతుందన్న ఆయన మునుపెన్నడూ లేని విధంగా బహుజన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్, కోశాధికారి జడల బాల్‌రాజ్, బీఎస్పీ నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

బీకే ఎస్ సభ్యత్వం తీసుకున్న రైతులు

నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని పగడి వారి గ్రామంలో భారత కిసాన్ సంగ్(బీకేఎస్)లో దాదాపు 200 మంది సభ్యత్వం తీసుకోవడం జరిగిందని మండల కార్యదర్శి మహిపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం చేస్తున్న పనులను చూసి రైతులు ఆకర్షితులై సభ్యత్వం తీసుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో సంఘం ఆధ్వర్యంలో మరింత రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు సూచనలు, సలహాలు ఇచ్చామన్నారు.



ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం

నవతెలంగాణ - నర్వ

నర్వ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని రాయికోడు, లంకాల, పెద్ద కడుమూర్, రాంపూర్ తదితర గ్రామాలలో మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శివరాత్రి జాగరణ అనంతరం ఉదయాన్నే శివాలయాన్ని పూలతో చక్కగా అలంకరించి, గర్భగుడిలోని శివుడికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక అలంకరణ అనంతరం శివపార్వతుల కల్యాణోత్సవాన్ని కనులపండుగగా ప్రజలు నిర్వహించారు. శివరాత్రి పండుగ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణోత్సవానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతుల కల్యాణాన్ని వీక్షించారు. కల్యాణోత్సవం అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పేట మత్స్య సహకార సంఘం ఎన్నికలు



నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా మత్స్య సహకార సంఘం మాస్ కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ ఎన్నికలు శనివారం జిల్లా కేంద్రంలోని మత్స్య సహకార కార్యాలయంలో నిర్వహించారు. 11మంది డైరెక్టర్లకు 20మంది ఎన్నికల బరిలో ఉన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలకు నారాయణ పేట, మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఒక వర్గం సభ్యులకు పూర్తి మద్దతు తెలిపినట్లు ఎన్నికైన ఏ.కాంతు కుమార్ తెలిపారు. పెద్ద విజయ్ కుమార్, ఏ.కాంతు కుమార్ వర్గాల మధ్య జరిగిన ఎన్నికలలో ఏకాంతు కుమార్ వర్గానికి 10మంది డైరెక్టర్లు ఎన్నికైనట్లు ఫిషరీస్ కో-ఆపరేటివ్ ఎలక్షన్ ఆఫీసర్ టైటస్ పాల్ తెలిపారు. ఈ ఎన్నిక కాబడిన 11మంది పాలకవర్గ సభ్యుల నుండి ఈ నెల12 మంగళవారం ఉదయం 10 గంటలకు జిల్లా ఫిషరీస్ కార్యాలయంలో అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నిక జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికలకు సహకరించిన నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, దామరగిద్ద పీఏసీఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, సరాఫ్ నాగరాజు, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ఏ.కాంతు కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

చల్ల వంశీచంద్ రెడ్డిను భారీ మెజారిటీతో గెలిపిద్దాం



నవ తెలంగాణ - మక్తల్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయబోయే చల్లా వంశీచందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మక్తల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గణేశ్ కుమార్, సీనియర్ నేత కట్టా సురేశ్ గుప్తా కోరారు. పాలమూరు ఎంపీ టికెట్ వంశీచందర్ రెడ్డికి కేటాయించడంతో మక్తల్ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చడం తోపాటు మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం నేతలు మాట్లాడుతూ... గత ఎంపీ ఎన్నికల్లో ఎవరూ ముందుకు రాకపోయినా వంశీచంద్ రెడ్డి ధైర్యంగా పోటీలో నిలబడి గణనీయమైన ఓట్లు సాధించారని, తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సర్వేలో ముందంజలో ఉన్నా టికెట్‌ను ఇతరులకు త్యాగం చేశారని గుర్తు చేశారు. మక్తల్‌లో 17 వేలకుపైగా వాకిటి శ్రీహరికి మెజారిటీ వచ్చిందని, అంతకు రెండింతలు 35వేల మెజారిటీ ని వంశీచందర్ రెడ్డికి అందించి, భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేతలు క్రిష్ణయ్యగౌడ్, ఎంపీటీసీ రామలింగం, కావలి తాయప్ప, మందుల నరేందర్, బి.వెంకటేష్, సత్యారం రవి, వాకిటి శ్యామ్, వాకిటి హన్మంతు, రాఘవేందర్ గౌడ్, నగేశ్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం



నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ పారిశుధ్య మహిళ కార్మికు లకు మున్సిపల్ సిబ్బంది శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. వైద్యాధికారి డాక్టర్ నరసింహ రావు, సగరి మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.శివ శంకర్

నవతెలంగాణ-నారాయణపేట టౌన్



నారాయణపేట నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బి.శివశంకర్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.

ఇంత కుముందు నాగర్‌కర్నూల్ జిల్లా సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వర్తించి బదిలీపై నారాయణపేట సీఐగా బదిలీపై వచ్చారు.

నారాయణపేట సీఐగా ఉన్న భగవంత రెడ్డి చార్మినార్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నారాయణపేట నూతన సీఐ మాట్లాడుతు నారాయణపేట ప్రజలకు అందుబాటులో ఉంటు శాంతి భద్రతలు పరిరక్షిస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటమని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల్
ఆదివారం | మార్చి 10, 2024 | www.navatelangana.com

రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న బీజేపీ



నవతెలంగాణ - గట్టు

మండలం కేంద్రం బాబా సాహెబ్ ఆత్మ నే భారత రాజ్యాంగం అటువంటి రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈ కుట్రలను అడ్డుకోవలసిన సమయం ఆసన్నం అయిందని బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గం ఇంచార్జి బండారి రాజు ఆరోపించారు, బీజేపీ పాలనలో రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్న అయన కేంద్రంలో తిరిగి బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందన్నారు.రాజ్యాంగాన్ని రక్షించడం కోసం బహుజన్ సమాజ్ పార్టీ పోరాటం చేస్తుందనిన్నారు. .దేశంలో విచ్ఛిన్నకర అజెండాను అమలు చేస్తున్న బీజేపీ రాముని (దేవుని) పేరు చెప్పి ఓట్లు అడుగుతుందని విమర్శించారు. జన్వాడలో ప్రార్థన మంది రంపై దాడి జరిగితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించలేదని విమర్శించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్‌ని నాగర్ కర్నూల్ నుండి గెలిపించి పార్లమెంటు పంపిద్దామని అని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భా వానికి కారణమైన బిఆర్ఎస్ తో బీఎస్పీ కలవడం చారిత్రాత్మక అవసరమన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు ప్రకాష్ ,బోయ రవి , దానియేలు పాల్గొన్నారు

డిసిఎల్ లో మెరిసిన కందనూలు విద్యార్థిని

నవతెలంగాణ కందనూలు

జాతీయస్థాయిలో నిర్వహించిన దీపిక చిల్డ్రన్స్ లీగ్ (డిసిఎల్) స్కాలర్షిప్ పరీక్షల్లో నాగర్కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన సూగూరు హంసిని మంచి ప్రతిభ కనబరిచింది. జిల్లా కేంద్రానికి చెందిన ఒక జర్నలిస్టు కూతురు హంసిని స్థానిక గీతాంజలి పాఠశాలలో ఏడవ తరగతి చదువుతుంది. గత నెల 10 తేదీన డిసిఎల్ స్కాలర్షిప్ పరీక్ష నిర్వహించగా, పరీక్ష రాసిన హంసిని జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ మేరకు విద్యార్థినికి శనివారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డిసిఎల్ నిర్వాహకుల చేతుల మీదుగా మెడల్ తో పాటు నగదు పురస్కారాన్ని అందుకుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇలాంటి కాంపిటీషన్లో పాల్గొని మంచి ప్రతిభ చాటి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించిన విద్యార్థిని ని ప్రిన్సిపాల్ జోసెఫ్ రాయి,అధ్యాపకబృందం, తల్లిదండ్రులు, విద్యాభిమానులు అభినందించారు.

మంత్రి కొండా సురేఖ ఆర్ఎస్ ప్రవీణ్ కుమారుకు క్షమాపణ చెప్పాలి



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని ఎన్నికల సమావేశం అవెంజర్స్ సమావేశంలో గద్వాల్ నియోజకవర్గం బిఎస్పి ఇన్చార్జి సునందు మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై కొండా సురేఖ మంత్రివర్యులు ప్రవీణ్ కుమార్ పై రౌడీ అని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు కాబట్టి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి ఎందుకంటే కొండా సురేఖ రౌడీయిజం మీకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్నది అందుకు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అనడం తప్పు కాబట్టి మీరు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి. అదేవిధంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టకపోవడం మేమందరం స్వాగతిస్తున్నాం మీకెందుకండీ ఇవన్నీ కాబట్టి గత అసెంబ్లీ ఎన్నికల్లో మీ కాంగ్రెస్ పార్టీ కూడా పొత్తు పెట్టుకోవడం మీకు గుర్తుకు రాలేదా ఎందుకు ఈ విధంగా మచ్చలేనటువంటి అవినీతి లేనటువంటి నిజమైన నాయకుడ్ని రౌడీ అనడం చాలా దుర్మార్గమైన చర్య కాబట్టి మేము వెంటనే క్షమాపణ తక్షణమే చెప్పాల్సిందిగా కోరుతున్నాం అని గద్వాల్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి సునంద్ అన్నారు ఈ కార్యక్రమంలో గద్వాల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిగారు కూడా మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గ డిమాండ్ చేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సవరన్న నియోజకవర్గ కోశాధికారి సంఘాల వెంకట్ తదితరులు పాల్గొన్నారు

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

- సర్పంచ్ల సంఘం మాజీ మండలాధ్యక్షులు ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం
- మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుకు విరాళం

నవతెలంగాణ-ఆమనగల్

మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ల సంఘం మాజీ మండల అధ్యక్షులు, శెట్టిపల్లి మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం అన్నారు. కడ్తాల్ మండలంలోని చరికొండ గ్రామంలో క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎగిరిశెట్టి సత్యం పూలే విగ్రహం ఏర్పాటుకు తనవంతు విరాళంగా రూ.10,116లు క్రాంతి యువజన సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల అడుగు జాడల్లో నడిచి తోటి వారికి తగిన సహకారం అందిస్తూ ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు, క్రాంతి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కాకునూరులో జిల్లాస్థాయి భజన పోటీలు

నవతెలంగాణ-కేశంపేట

మండల పరిధిలోని కాకునూరు గ్రామ శివారులో వెలసిన శ్రీమహాలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 7న ప్రారంభ మయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి 10 గంటలకు కాకునూరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు దేవలచ్చమ్మ,దేవ వెంకటయ్యగౌడ్‌ల జ్ఞాపకార్థం వారి కుమారుడు దేవ శ్రీనివాస్‌గౌడ్ రంగారెడ్డి, ఉమ్మడి మహ బూబ్ నగర్ జిల్లా స్థాయి భజన పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న భజన కళాకారులు రూ.116లు చెల్లించి, పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ. 15,116 నగదు, రెండవ బహుమతి రూ. 11, 116, మూడవ బహుమతి రూ. 9116, నాల్గోవ బహుమతి రూ. 7,116, ఐదోవ బహుమతి రూ. 5,116, ఆరోవ బహుమతి రూ. 4,116, ఏడవ బహుమతి రూ. 3116,8వ బహుమతి రూ. 2116 నగదు పుర స్కారాలను అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ భజన పోటీలలో సమ యపాలన పాటిస్తూ అధిక గ్రూపులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పత్రీజీ శక్తి స్థల్ నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆమనగల్

మహా శివరాత్రి, మహిళా దినోత్సవం సందర్భంగా కడ్తాల్ మండలంలోని మహేశ్వరా మహా పిరమిడ్ వద్ద పత్రీజీ శక్తి స్థల్ నిర్మాణ పనులు ప్రారంభించినట్టు చైర్మెన్ విజయ భాస్కర్‌రెడ్డి తెలిపారు. అంతేకాకుండా స్థానిక నాయకులతో కలిసి జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పత్రీజీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా శివరాత్రి మహోత్సవం

నవతెలంగాణ - గట్టు

మండల పరిధిలోని కుచినెర్ల గ్రామంలోని ఘనంగా శివరాత్రి మహోత్సవం నిర్వహించారు గ్రామంలో ఉన్న శివాలయాలంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం నాలుగు గంటల నుంచి పల్లకి సేవ పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాత్రి 8 గంటలకు భక్తులు స్వామివారికి పాలాభిషేకం చేసి తొమ్మిది గంటల నుంచి భజన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా రాత్రి 11 గంటలకు కల్లూరు పీఠాధిపతి గ్రామానికి వచ్చి ఆలయం దగ్గర సూక్తితులు తెలియజేశారు కార్యక్రమంలోని గ్రామస్తులు పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



ప్రజలపై భారాలు వేయడం మానుకోవాలి

- పట్టణ సంస్కరణలను ఉపసంహరించుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలో మున్సిపల్ అధికారులు, పాలకవర్గం పట్టణ ప్రజలచే ఇండ్ల దగ్గర ఆటోల ద్వారా చెత్త సేకరించేందుకుగాను ఈ నెల నుండి ప్రతి ఇంటికి నెలకు 60 నుండి 100 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని వెంటనే ప్రజల వద్ద చెత్త సేకరణకు డబ్బులు వసూలు చేయడం నిలిపివేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు.

శనివారం సీపీఐ(ఎం) కార్యాలయంలో జరిగిన పట్టణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ......గతంలో మున్సిపాలిటీ నుండి ఆటోల ద్వారా చెత్త సేకరించే వారనీ అందుకు సంబంధించిన ఖర్చు మునిసిపాలిటీ నుండి భరించేవారని ప్రస్తుతం చెత్త సేకరించే పనులను కాంట్రాక్టర్ కు అప్పగించి ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేయిస్తున్నారని ప్రజలపై భారాలు వేసే ఈ పద్ధతిని వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు.పట్టణ సంస్కరణల్లో భాగంగా చెత్త పన్ను, నీటి పన్ను ఇలా ప్రజలు వినియోగించే ప్రతి వస్తువు పైన యూజర్ చార్జీల పేరుతో డబ్బులు వసూలు చేసేందుకు సిద్ధపడుతున్నారని పట్టణ సంస్కరణలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల మరోవైపు పట్టణాల్లో ఉపాధి కరువై చాలీచాలని బతుకులతో జీవితాలు గడుపుతున్న పేద ప్రజలు ఇలాంటి చార్జీలు భరించలేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని వెంటనే చెత్త సేకరించే పనులకు డబ్బులు వసూలు చేసే పద్ధతిని మానుకోవాలని లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వివి. నరసింహ, ఉప్పేరు నరసింహ దేవదాసు, ఈదన్న,ఆంజనేయులు, బాలకృష్ణ, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

దళితులు ఉన్నత చదువులు చదవాలి

నవతెలంగాణ - ధరూర్

దళితులు ఉన్నత చదువులు చదువాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ గట్టు మండల కన్వీనర్ మోజేష్ అన్నారు. మండల పరిధిలోని చింత రేవులలో అంబేద్కర్ జ్ఞాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా **ఆయన మాట్లాడుతూ** మహిళలకు పురుషులతో సమాన అవకాశాలు హక్కులు అంబేద్కర్ గారు కల్పించాలన్నారు. వారు లేకపోతె మహిళలు ఇంటికే పరిమితం అయ్యేవారన్నారు. దళితులు ఉన్నత చదువు చదవాలని అన్నారు. దళితులు ఇంకా సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా వెనకబడి పోతున్నారని అన్నారు,అంబేద్కర్ ఓటు అనే ఆయుధము ఇచ్చి ఆ ఓటు తో మన బ్రతుకుల ను మార్చుకునే అవకాశం కల్పించారు కాని ఆ ఓటు విలువ తెలుసుకోవటం లేదనీన్నారు అంబేద్కర్ లేకుంటే మన జీవితం ఉండేది కాదన్నారు. ఆయన చూపిన దారిలో మనం పోవడం లేదు కాబట్టే మనం ఆర్థికంగా, రాజకీయంగా ,సామాజికంగా వెనకబడి పోతున్నామని తెలిపారు. అంబేద్కర్ జయంతి పండుగను ఘనంగా జరిపేందుకు జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రతి ఒక్కరు సంసిద్ధులు కావాలని అన్నారు దళితవాడను ప్రత్యేక గ్రామపంచాయతీలు చేస్తే 10 ఏళ్లలో దళితులు అభివృద్ధి చెందుతారని అన్నారు, మనం ఇంకా నిద్ర మత్తులో ఉన్నామని మన విద్యా, ఉద్యోగ, రాజకీయ ప్రయోజనాలు కూడా పోయే ప్రమాదం ఉందని మన హక్కుల కోసం నిరంతరం ఐక్యమత్యంతో ఉండి కాపాడుకోవాలని అన్నారు హక్కుల కోసం పోరాడాలని చెప్పారు, దళితులు మహారాజులు యుద్ధంలో ఓడిపోయిన పరాజితులు, వారిని చీకటి బ్రతుకులుగా చేసి బానిసలను చేశారని అంబేద్కర్ మనలను విముక్తులు గా చేసి అన్నీ అవకాశాలూ ఇవ్వడం జరిగిందని అన్నారు, ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగం ఇంట్లో పెట్టుకొని చదవాలని అన్నారు, మన బిడ్డలను ఉన్నత చదువులు చదివించాలని విజ్ఞప్తి చేశారు. చదువు మధ్యలో ఆపవద్దని



వేడుకున్నారు ఇంకా వలసల బతుకులు కూలి బతుకులే గానే మనం ఉన్నాయని అన్నారు మన అభివృద్ధి కోసం మనమే నాయకత్వాన్ని వహించాలని అన్నారు

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,చిన్న చింత రేవుల గ్రామ కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా రాముడు మ ఉపాధ్యాక్షులుగా మెహన్ ప్రధాన కార్యదర్శి అంజనేయులు కోశాదికారి గా అది సోషల్ మీడియా ఇంచార్జి అజయ్ కార్య దర్శిగా సతీష్ భాస్కర్ గారు కార్యదర్శి గా రమేష్తి కార్యవర్గ సభ్యులు :- రాజశేఖర్. ఆశోక్, అనిల్ ,ప్రవీణ్, గణేష్, చరణ్, మెహన్, గోపాల్, రాకేష్, రాజేష్ విజేంద్రు, రాఘవేంద్ర, వంశీ, శ్రీరాములు, అభిశేక్, గణేష్, రాజేంద్ర, భజరన్న, భాస్కర్, లక్ష్మణ్. రాజు, యజూరు, అబ్రహం, విశాక్ శ్రీనివాసులు, జితేంద్ర, వినోద్, కూమార్.

శివుని సేవలో హీరాసింగ్ నాయక్

- కుటుంబ సభ్యులతో తుల్జాభవాని అమ్మవారి దర్శనం

నవతెలంగాణ-ఆమనగల్

యూత్ కాంగ్రెస్ కడ్తాల్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్ శనివారం నల్లగొండ జిల్లా పెద్ద మునిగల్ గ్రామంలో కొలువై ఉన్న శివ పార్వతులను దర్శించుకున్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్నట్టు ఆయన తెలిపారు. అనంతరం సమీపంలో ఉన్న తుల్జాభవాని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మానవత్వం చాటిన నేతలు

- మతిస్థిమితం లేని యువకునికి సపర్యలు
- పోలీసుల సహకారంతో అనాథశ్రమానికి తరలింపు

ఆమనగల్ : కడ్తాల్ మండల కేంద్రంలో మతి స్థిమితం సరిగా లేని యువ కుడు రెండు నెలలుగా తిరుగుతున్నాడు. ఎక్కడి నుండి వచ్చాడో తెలియదు ఏది అడిగినా ఒకటి రెండు మాటలకు హిందీలో సమాధానం చెప్తాడు. నీపేరు ఏంటి, తల్లిదండ్రుల పేరు, ఊరు ఏది అడిగితే అమాయకంగా చూస్తూ మోహిత్, కల్యాన్ పూర్ అంటూ సమాధానం చెప్తున్నాడు. మాసిన బట్టలు, పెరిగిన జుట్టుతో ఉన్న యువకుని దీన అవస్థకు చలించిపోయిన కడ్తాల్ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మెన్ ఆంజనేయులు, జిల్లా ఎంపీటీసీల ఫోరం గౌరవ అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మానాయక్ తదితరులు శనివారం అతనికి క్షవరం చేయించి వేడి నీటితో స్నానం చేయించి, కడుపు నిండా భోజనం తినిపించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, మతిలేని యువకుని పరిస్థితి ఎస్ఐ వరప్రసాద్‌కు వివరించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ వెంటనే కల్యాన్‌పూర్ పోలీసులకు ఫోన్ చేసి యువకుని సమాచారం అందజేశారు. అదేవిధంగా మతిస్థిమితం లేని సదరు యువకుడిని పోలీసు సిబ్బంది ద్వారా హైదరాబాద్‌లోని నాదర్ గుల్ అనాథ ఆశ్రమానికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానికులు మతి స్థిమితం కోల్పోయిన యువకుని పట్ల మానవత్వం చాటుకున్న స్థానిక నాయకులతో పాటు పోలీసులకు అభినందనలు తెలిపారు.

'మల్లు రవికి ఎంపీ టికెట్ కేటాయించాలి'

తలకొండపల్లి :మల్లురవికి ఎంపీ టికెట్ కేటాయిస్తే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామనికిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డి మోహన్ రెడ్డి అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు మల్లు రవికి టికెట్టు కేటాయించాలని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి దీపమున్షీకి తలకొండపల్లి వైస్ ఎంపీపీ మ్యాకా శ్రీనివాస్‌రెడ్డి, చంద్రధన ఎంపీటీసీ సభ్యుడు బండేలా సుధాకర్ రెడ్డిలు వినతిపత్రం అందజేశారు.

బండలాగుడు పోటీలు ప్రారంభం : జడ్పీటీసీ

కేశంపేట :మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కేశంపేట మండలంలోని అల్వాల, కొత్తపేట గ్రామా ల్లోని శివాలయాల్లో బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఆయా గ్రామాల్లోని రైతులు బండలాగుడు సంబురాలు (కాడెద్దులు బండలాగుడు) పోటీలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ కుమార్ రెడ్డి హాజరై బండ లాగుడు పోటీలను ప్రారంభించారు. అనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు రైతులు సంబురాలు నిర్వహించు కోవడం సంతోషకర మన్నారు. మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బైక్ రైడర్లను తలపిస్తున్న మైనర్లు..!

- బైకులపైన చక్కర్లు కొడుతున్న మైనర్లు
- ట్రాఫిక్ చట్టాలు బేఖాతర్..?
- భయాందోళనకు గురవుతున్న పాదచారులు
- పోలీసుల ఎల్లప్పుడూ తనిఖీలు చేయాలి : ప్రజలు

నవతెలంగాణ-కొందుర్గు

ప్రస్తుతం ప్రతీ పది మందిలో ముగ్గురు, నలుగురు దగ్గర బైకులు, సెల్ ఫోన్‌లు ఉంటున్నాయి. పాశ్చాత్యపోకడాలకు అలవాటు పడుతున్న నేటితరం గొప్పలకు పోయి వ్యసనాలకు అలవాటు పడుతున్నారు. స్టేటస్ అంటూ ప్యాషన్‌గా సిగరెట్ తాగుతున్నారు. వ్యసనాలకు త్వరగా అట్రాక్ట్ అవుతున్నారు. నేటి తరం విద్యార్థులు బైకులపై చక్కర్లు కొడుతూ బైక్ రైడర్లను తలపించే రేంజీలో రోడ్లపైన స్టంట్స్ చేస్తూ, థ్రిల్‌గా ఫీలవుతున్నారు. రోడ్లపై నడుస్తున్న పాదాచారులను, వాహనాదారులను భయభ్రాంతులకు గురిచేస్తూ వణుకుపుట్టిస్తున్నారు. ఎమర్జెన్సీగా కంట్రోల్ చేయాల్సిన పరిస్థితి వస్తే కచ్చితంగా యాక్సిడెంట్ జరగడం తప్ప వేరే మార్గం లేదు.వారికి కాళ్లుకూడా సరిగ్గా అందవు. అలాంటి వాళ్ల బైక్ పైన చక్కర్లు కొడుతున్నారు. స్కూల్ యూనిఫార్మ్ వేసుకుని 350 సీసీ బైక్ పైన రోడ్లపైన రయ్.. రయ్.. మని పలుమార్లు హెవీ రేసింగ్‌తో చక్కర్లు కొట్టడం కోసమేరుపు. ఎవరైనా పొరపాటున ఏ బాబు లైసెన్స్ ఉందా, మెల్లిగా వెళ్లు ఏంటా స్పీడు అని మందలిస్తే చాలు గొడవలకు దిగుతున్నారు. ఈ యువ మైనార్ బైక్ రైడర్లు..డబుల్, త్రిబుల్ రైడింగ్ చేస్తున్నారు. యువత తల్లిదండ్రులు కూడా పిల్లలకు సపోర్ట్ చేస్తూ మాట్లాడటం గమనార్హం. మా పిల్లలు అలాంటి వారు కాదు చాలా చక్కగా నెమ్మదిగా నడిపిస్తారు. మా మాట జవ దాటడు మా పిల్లాడు అంటూ పిల్లలకు మద్దతివ్వడం అంటే నేటి యువతని పరోక్షంగా చెడిపోవడానికి సహకరించినట్టే. ఇష్టానుసారంగా మోటార్ సైకిల్ నడిపే వారిపట్ల పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని పాదాచారులు, ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు. వీలైతే పోలీస్ చెక్ పోస్టులు పెంచాలని ప్రజలకు, ప్రయాణికులకు పాదాచారులకు వాహనచోదకులకు ఇబ్బంది కలగకుండా చూడాలని పోలీసులను కోరుతున్నారు.



తల్లిదండ్రులకు బాధ్యతలు అనేకం ఉన్నాయి

> తల్లిదండ్రులు పిల్లలకు బైక్‌లు ఇస్తున్నారు. ఇదే అదునుగా పిల్లలు రాష్ డ్రైవింగ్ చేస్తున్నారు. దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పిల్లలు ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబాల్లో విషాదం నెలకొంటుంది. పిల్లలకు బైక్‌లు ఇవ్వకుండా జాత్రత్త పడాల్సిన బాధ్యత తల్లీదండ్రులపై ఉందని పోలీసులు సూచిస్తున్నారు....

తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపైన ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలి. క్రమశిక్షణగ పెంచాలి పిల్లలకు సెల్ ఫోన్లు, మోటార్ సైకిల్స్ కొనిచ్చే ముందు వాటి అవసరం పిల్లలకు ఎంతవరకు ఉన్నదో తెలుసుకుని, వాటి ఉపయోగం నిజంగానే పిల్లలకు అవసరం ఉన్నదని నిర్ధారించుకున్నాకనే కొనివ్వాలి. అదేవిధంగా తమ పిల్లల స్నేహం, స్నేహితుల గురించి వాకబు చేయాలి. వారి స్నేహితులు ఎలాంటి వారూ అని తెలుసుకుని, మంచి,చెడులపైన చర్చించాలి. తద్వారా భవిషత్‌పై, చదువు పట్ల బాధ్యత కల్పించాలి. గోల్స్, టార్గెట్స్ సాధ్యాసాధ్యాలపైన పిల్లలకు వివరించాలి. మంచి స్నేహాలు, చెడు స్నేహాలతో జరిగే మంచి చెడుల పట్ల అప్రమత్తంగ ఉండే విధంగా తల్లిదండ్రులు సూచించాలి. మొత్తానికి విద్యార్థి దశలో ఉన్న పిల్లల పట్ల ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు పేరెంట్స్ ప్రత్యేక దృష్టి పెట్టాలి.

చట్టాలు ఏమి చెబుతున్నాయి

ట్రాఫిక్ చట్టాలు మైనర్లకు, విద్యార్థులకు మోటార్ వాహనాలు ఇవ్వవద్దు. మైనర్లు మోటార్ సైకిల్ నడుపుతు యాక్సిడెంట్ చేస్తే మోటార్ సైకిల్ యజమాని పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఒకవేళ పిల్లలు మోటార్ సైకిల్ నడుపుతూ ప్రమాదానికి గురైతే పిల్లల తల్లిదండ్రులపైనా కేసు నమోదు చేసి, చట్టరీత్యా చర్యలు తప్పవని ట్రాఫిక్ రూల్స్ చెబుతున్నాయి. అంతేకాకుండా మైనార్టీలు మోటార్ సాయికిల్స్ నడిపితే ట్రాఫిక్ చట్టాల ప్రకారం నేరం. అర్హత లేని వారు డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేనివారు, లర్నింగ్ లైసెన్స్ ఉన్నా కూడా ఎల్ బోర్డు లేకుండా మోటార్ సైకిల్ నడుపుతూ రోడ్లపైకి వస్తే చట్టం ప్రకారం శిక్షకు అర్హులు. అంతేకాకుండా జరిమానాతో పాటు జైలుకు వెళ్లే అవకాశం కూడా ఉంటుంది.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

మైనర్లకు, పిల్లలకు, లైసెన్స్ లేనివారికి మోటార్ సైకిల్స్ ఇస్తే, మోటార్ సైకిల్స్ ప్రమాదానికి గురైతే ట్రాఫిక్ చట్టం ప్రకారం సంబంధిత మోటార్ సైకిల్ యజమానిపైన, అదేవిధంగా పిల్లల తల్లి తండ్రులపైన కేసు నమోద వుతుంది. ప్రమాదానికి గురైన మోటార్ సైకిల్ యజమాని లైసెన్స్ రద్దు చేసి,ఆ మోటార్ సైకిల్ సీజ్ చేస్తాం. ప్రమాద తీవ్రత ప్రకారం నాన్ బేయిల్, వారెంట్ కూడా ఇష్యు అవుతుంది. కావున లైసెన్స్ లేనివారికి, మైనర్లకు, పిల్లలకు గుర్తు తెలియని వారికీ మోటార్ సైకిల్స్ ఇవ్వొద్దని కొందుర్గు ఎస్ఐ కృష్ణయ్య కోరారు.



కృష్ణయ్య ఎస్ఐ, కొందుర్గు